News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 01 | సంచిక :338 | ఖమ్మం | బుధవారం,జనవరి 17, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఏపీ పీసీసీ చీఫ్‌గా వైఎస్ షర్మిల

- కాంగ్రెస్ పార్టీ నుంచి అధికారిక ప్రకటన విడుదల
- ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని ప్రకటన
- ఇటీవలే ఏపీ పీసీసీ చీఫ్ పదవికి రాజీనామా చేసిన గిడుగు రుద్రరాజు
- రుద్రరాజుకు వర్కింగ్ కమిటీలో స్థానం కల్పించిన హైకమాండ్



సీకే న్యూస్ హైదరాబాద్ :అనుకున్నదే జరిగింది! వైఎస్ షర్మిలను ఏపీ కాంగ్రెస్ చీఫ్ గా నియమించారు. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. అంతేకాదు, షర్మిలకు మార్గం సుగమం చేస్తూ, ఇటీవల ఏపీ పీసీసీ చీఫ్ పదవికి రాజీనామా చేసిన గిడుగు రుద్రరాజుపై కాంగ్రెస్ హైకమాండ్

వివరాలు 2లో..

# లోక్‌సభ ఎన్నికల్లో 14 స్థానాలు సాధిస్తాం

- నేను ఒరిజినల్.. కేటీఆర్ డూప్లికేట్!
- ఇది ఇంకో ఏడాదిలో స్పష్టంగా తెలిసి వస్తుంది
- మన హైదరాబాద్‌కు మరే నగరం సాటి రాదు
- బీజేపీకి మూడోస్థానమే.. మోదీకి కౌంట్‌డౌన్ షురూ
- అయోధ్య, భద్రాద్రికి తేడా లేదు.. దేవుడితో రాజకీయాలా?
- ప్రతిపక్షంలో 20 ఏళ్లు ఉన్నా..
- ఆ అనుభవంతో సుపరిపాలన అందిస్తా
- దావోస్‌లో మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



సీకే న్యూస్ హైదరాబాద్ : రానున్న లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస-బీఆర్ఎస్ మధ్యే పోటీ ఉంటుందని, 14 ఎంపీ స్థానాలను తాము గెలవనున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లోలాగే ఈసారి కూడా బీజేపీ మూడో స్థానానికి పరిమితమవుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది తామేనని బీజేపీ ప్రచారం చేసుకున్నదని, ఈసారి కూడా ఆ పార్టీ ఉధృతంగా ప్రచారం చేసుకున్నా ఫలితాల్లో తేడా ఏమీ ఉండదని పేర్కొన్నారు. దావోస్ పర్యటనలో ఉన్న సీఎం ఓ ఆంగ్ల మీడియా సంస్థ ప్రతినిధితో మాట్లాడారు. 'దావోస్ సదస్సుకు తెలంగాణ తరఫున ఇంతకు ముందు కేటీఆర్ వచ్చేవారు. ఈ ఏడాది మీరు వచ్చారు' అని సదరు ప్రతినిధి ప్రస్తావించగా.. తాను ఒరిజినల్, కేటీఆర్ డూప్లికేట్ అన్న అర్థం వచ్చేలా.. ఒరిజనల్‌కు, డూప్లికేట్‌కు మధ్య పోటీ లేదని సీఎం సరదాగా వ్యాఖ్యానించారు. ఎవరు ఒరిజనలో, ఎవరు డూప్లికేటో ఇంకో ఏడాదిలో తేలుతుందని చెప్పారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన రాజకీయ క్రీడ ముగిసిందని, ఇక రాష్ట్రాభివృద్ధిపైనే దృష్టి పెడతామని స్పష్టం చేశారు.

**10-12 చోట్ల ఫార్మా గ్రామాలు**

భారత్‌లో ఏ రాష్ట్రంతో తెలంగాణ పోటీ పడుతుంది అని ప్రశ్నించగా... 'మేం ప్రపంచంతోనే పోటీపడతాం. ఇతర రాష్ట్రాలతో కాదు' అని రేవంత్ బదులిచ్చారు. తాను గతంలో చెప్పినట్లు హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వరకు ఒక స్థాయి అభివృద్ధి, ఓఆర్ఆర్ రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) మధ్య మరో దశ అభివృద్ధి, ఆర్ఆర్ఆర్ నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు ఇంకో దశ అభివృద్ధి ఉంటుందని, దీని కోసం మూడు కేటగిరిల ప్రణాళికలు రూపొందించి, అమలు చేస్తామన్నారు. దేశంలో హైదరాబాద్ నగరానికి మరే నగరం సాటిరాదని చెప్పారు. పెట్టుబడులను ఆకర్షించడానికి హైదరాబాద్‌కు, తెలంగాణకు అనేక అనుకూలతలు

వివరాలు 2లో..

## తెలంగాణలో ఎంసెట్ పేరును మార్చనున్న ప్రభుత్వం?

- 2017 నుంచి ఎంబీబీఎస్, ఇతర వైద్య కోర్సులు నీట్ ద్వారా భర్తీ
- ఎంసెట్ ద్వారా కేవలం ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సులలోనే ప్రవేశాలు
- ఎంసెట్‌లోని 'ఎం' అక్షరాన్ని తొలగించాలని ప్రతిపాదనలు
- కొత్త పేరు టీఎస్ఈఏపీ లేదా టీఎస్ఈఏ సెట్‌గా మార్చే అవకాశం

వివరాలు 2లో..



## వెంటిలేటర్‌పై తమ్మినేని వీరభద్రం!

ఉదయాన్నే గుండెపోటు.. ఖమ్మంలో వైద్యం
అనంతరం హైదరాబాద్ ఏఐజీకి తరలింపు
పరిస్థితి విషమం, చికిత్స అందిస్తున్నాం
వెల్లడించిన ఏఐజీ ఆసుపత్రి వర్గాలు



సీకే న్యూస్ హైదరాబాద్ :సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గుండెపోటుకు గురయ్యారు. హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందు తున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. సోమవారం రాత్రి గుండెపోటు రావడంతో కుటుంబ

వివరాలు 2లో..

## సర్పంచులకు పెండింగ్ బిల్లుల సమస్య

మా హయాంలో కరోనాతో కొంత కింద మీద అయింది
సర్పంచుల తరఫున గొంతు విప్పుతాం
ఆ బాధ్యతను మేం తీసుకుంటాం: కేటీఆర్

వివరాలు 2లో..

సీకే న్యూస్ హైదరాబాద్ : 'సర్పంచులకు పెండింగ్ బిల్లుల సమస్య ఉంది. గతంలో మన ప్రభుత్వం చేద్దామనుకున్నా కరోనా వల్ల కొంత కింద, మీద అయ్యింది. ఈ ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని ఆశిస్తున్నా. లేకుంటే సర్పంచుల తరఫున గొంతు విప్పి మాట్లాడుతాం. బిల్లులు ఇప్పించే బాధ్యత మాది'



## చంద్రబాబుకు బిగ్ షాక్.. సుప్రీంకోర్టులో దక్కని ఊరట

**చంద్రబాబు క్వాష్ పిటిషన్ పై తీర్పులో ఇద్దరు జడ్జిలు ఏమన్నారంటే...!**

చంద్రబాబుపై స్కిల్ కేసు నమోదు చేసిన సీఐడీ
సుప్రీంకోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్
విచారణ చేపట్టిన జస్టిస్ బోస్, జస్టిస్ బేలా ధర్మాసనం
సెక్షన్ 17ఏపై ఇద్దరి జడ్జిల మధ్య కుదరని ఏకాభిప్రాయం
విస్తృత ధర్మాసనం ముందుకు చంద్రబాబు క్వాష్ పిటిషన్

వివరాలు 2లో..



## విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్న సీఎం జగన్



- విజయవాడ స్వరాజ్య మైదానంలో భారీ అంబేద్కర్ విగ్రహం
- రూ.400 కోట్లతో అంబేద్కర్ స్మృతి వనం
- ఈ విగ్రహం చరిత్రలో నిలిచిపోతుందన్న విజయసాయిరెడ్డి
- అంబేద్కర్ ఆశయాలను సీఎం జగన్ ముందుకు తీసుకెళుతున్నారని ప్రశంస

వివరాలు 2లో..

## ఎన్నికలకు సై అంటున్న లక్ష్మీనారాయణ... అన్ని స్థానాల్లో జై భారత్ పార్టీ పోటీ

- ఇటీవలే పార్టీ పెట్టిన సీబీఐ మాజీ జేడీ
- తాజాగా ఎన్నికల సమరశంఖం పూరించిన లక్ష్మీనారాయణ
- తమ పార్టీ టికెట్ల కోసం చాలామంది ఆసక్తి చూపుతున్నారని వెల్లడి

వివరాలు 2లో..



## కేంద్రంలో అధికారంలోకి వస్తే విభజన హామీలు అమలు చేస్తాం

సీకే న్యూస్ హైదరాబాద్ :తెలంగాణ వచ్చిన పదేళ్ళ తర్వాత ప్రజాపాలన ఏర్పడిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తిరుమల వేంకటేశ్వర స్వామిని మంత్రి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవారిని అనేక సందర్భాలలో అనేక కోర్కెలు కోరుకున్నానని చెప్పారు. స్వామి వారి దయతో ఆ కోర్కెలు తీరాయని అన్నారు.

వివరాలు 2లో..



# చంద్రబాబుకు బిగ్ షాక్.. సుప్రీంకోర్టులో దక్కని ఊరట

స్కిల్ కేసులో సీఐడీ తనపై దాఖ లు చేసిన ఎఫ్ఐఆర్ ను కొట్టివే యాలంటూ టీడీపీ అధినేత చంద్రబాబు సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ ను నేడు సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం విచారించింది. అయితే, ద్విసభ్య ధర్మాసనంలోని ఇద్దరు జడ్జిలు జస్టిస్ అనిరుధ్ బోస్, జస్టిస్ బేలా త్రివేది మధ్య తీర్పులో ఏకాభిప్రాయం కుదరలేదు. విపక్ష నేత హెూదాలో చంద్రబాబుకు 17ఏ వర్తిస్తుందని జస్టిస్ అనిరుధ్ బోస్ పేర్కొనగా, చంద్రబాబుకు 17ఏ వర్తింపజేయలేరని జస్టిస్ బేలా త్రివేది వ్యాఖ్యానించారు. ఇలా భిన్నాభిప్రాయాలు వ్యక్తమైన నేపథ్యంలో, సుప్రీంకోర్టు ఈ కేసు విచారణ బాధ్యతను విస్తృత ధర్మాసనం ముందుకు ప్రతిపాదించింది. ఇరువురు న్యాయమూర్తుల తీర్పులు ఒకదానికొకటి పూర్తి విరుద్ధంగా ఉన్నాయి.

జస్టిస్ అనిరుధ్ బోస్ స్పందిస్తూ.. "అవినీతి నిరోధక చట్టం 1988లోని సెక్షన్ 17ఏ చంద్రబాబుకు వర్తిస్తుంది. పదవిలో ఉన్నప్పుడు ఆయన తీసుకున్న నిర్ణయాలపై విచారణ జరిపితే అది చట్టవ్యతిరేకం అవుతుంది. 1988 చట్టంలోని సెక్షన్ 13(1) (సి), సెక్షన్ 13 (1) (డి), సెక్షన్ 13 (2) కిందికి వచ్చే నేరారోపణలపై తగిన (గవర్నర్) అనుమతులు తీసుకోకుండా చంద్రబాబును విచారించలేరు. ఈ కేసులో చంద్రబాబును విచారించాలంటే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా అనుమతి తీసుకోవచ్చు. ఆ మేరకు అనుమతి కోసం సంబంధిత వర్గాలకు దరఖాస్తు చేసుకోవచ్చు" అని వివరించారు.

అయితే జస్టిస్ బేలా త్రివేది తన సహ న్యాయమూర్తి జస్టిస్ అనిరుధ్ బోస్ తీర్పును వ్యతిరేకించారు. 2018 తర్వాత జరిగిన నేరాలకు మాత్రమే 17ఏ వర్తిస్తుందని స్పష్టం చేశారు. 2018లో చట్ట సవరణ జరగ్గా... అంతకుముందు జరిగిన నేరాలకు దీన్ని వర్తింపజేయలేరని తెలిపారు. అవినీతి ప్రజాప్రతినిధులకు ప్రయోజనం కలిగించడం సెక్షన్ 17ఏ లక్ష్యం కాదని అన్నారు. ఈ సెక్షన్ ను కచ్చితంగా అమలు చేస్తే చాలామంది అసహనానికి గురవుతారు అని వివరించారు.

# విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్న సీఎం జగన్

ఏపీ ప్రభుత్వం విజయవాడలోని స్వరాజ్య మైదానంలో 125 అడుగుల ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ విగ్రహ నిర్మాణం పూర్తి కాగా, అంబేద్కర్ స్మృతి వనం కూడా రూపుదిద్దుకుంది. ఇవాళ వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి విజయవాడలో అంబేద్కర్ స్మృతివనాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 19న సీఎం జగన్ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారని వెల్లడించారు. ఈ విగ్రహం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఈ సందర్భంగా సమతా సభ ఏర్పాటు చేశామని, 1.20 లక్షల మంది వస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు. లేజర్ షో గానీ, డ్రోన్ షో గానీ ఏర్పాటు చేయనున్నామని వివరించారు. ఈ నెల 20 నుంచి విజయవాడలో అంబేద్కర్ విగ్రహ సందర్శనకు అనుమతి ఉంటుందని అన్నారు.

విజయవాడలో అంబేద్కర్ స్మృతివనాన్ని రూ.400 కోట్లతో నిర్మించారని తెలిపారు. ఈ భారీ అంబేద్కర్ విగ్రహం సమసమాజానికి నిలువెత్తు నిదర్శనంలా నిలుస్తుందని విజయసాయి పేర్కొన్నారు.

అంబేద్కర్ మహనీయుడి ఆశయాలను సీఎం జగన్ ముందుకు తీసుకెళుతున్నారని విజయసాయి కొనియాడారు. నవరత్నాల పథకాల వెనుక అంబేద్కర్ స్ఫూర్తి ఉందని అన్నారు.

# తెలంగాణలో ఎంసెట్ పేరును మార్చనున్న ప్రభుత్వం?

రాష్ట్రంలోని ఇంజినీరింగ్, ఫార్మసీ సీట్ల ప్రవేశాల కోసం నిర్వహిస్తోన్న ఎంసెట్ ప్రవేశపరీక్ష పేరును తెలంగాణ ప్రభుత్వం మార్చాలని భావిస్తోంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2017లో ఎంసెట్లో మార్పులు చేశారు. అప్పటి వరకు ఇంజినీరింగ్, మెడికల్ కోర్సులలో ప్రవేశాలకు ఎంసెట్ ఒకే పరీక్షను నిర్వహించింది. 2017 నుంచి ఎంబీబీఎస్, ఇతర వైద్య కోర్సులను నీట్ ద్వారా భర్తీ చేస్తోంది. అయితే ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సులలో ప్రవేశాలకే ఎంసెట్ నిర్వహిస్తోంది. అయినప్పటికీ అప్పటి నుంచి ఎంసెట్ పేరులో మెడికల్ అనే పదం కొనసాగుతోంది.

ఈ క్రమంలో మెడికల్ పేరును తొలగించాలని కోరుతూ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించింది. ఎంసెట్లో ఉన్న 'ఎం' అనే అక్షరాన్ని తొలగించి టీఎస్ఈఏపీ లేదా టీఎస్ఈఏ సెట్గా మార్చాలని ప్రతిపాదనలు చేశారని తెలుస్తోంది. ఇక్కడ 'పీ' అంటే ఫార్మసీ. ఫార్మసీ సీట్లను ఎంసెట్ ద్వారానే భర్తీ చేస్తున్నందున ఈ అక్షరాన్ని జత చేశారు. పై రెండింటిలో ఒక పేరును ప్రభుత్వం ఫైనలైజ్ చేయనుంది.

# లోక్‌సభ ఎన్నికల్లో 14 స్థానాలు సాధిస్తాం

- మొదటి పేజి తరువాయి

ఉన్నాయన్నారు. రాష్ట్రంలో 10-12 చోట్ల ఫార్మా గ్రామాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. హైదరాబాద్‌లో ఐటీ రంగం అభివృద్ధి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మొదలు కాలేదని.. ఆ రంగం అభివృద్ధిలో పలువురి పాత్ర ఉందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. హైటెక్ సిటీ నిర్మాణానికి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి శంకుస్థాపన చేశారని, చంద్రబాబు, వైఎస్, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డిల హయాంలో ఐటీతోపాటు ఫార్మా రంగం బాగా అభివృద్ధి చెందాయన్నారు. హైదరాబాద్ నగరానికి మరే నగరంతో పోటీ లేదని, ఖుతుబ్‌షాహీలు, నిజాంల నుంచి ఎందరో పాలకులు హైదరాబాద్ అభివృద్ధికి ఎంతో చేశారని రేవంత్ వివరించారు. పరిపాలనలో తన ప్రాధాన్యాల గురించి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ.. '20 ఏళ్లు ప్రతిపక్షంలో ఉన్నా. చంద్రబాబునాయుడు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డిల పాలనలో మంచిచెడులు చూశాను. సుదీర్ఘంగా ప్రతిపక్షంలో ఉన్న అనుభవాలతో సుపరిపా లన అందిస్తా. సంక్షేమం, అభివృద్ధి రెండింటికి ప్రాధాన్యం ఇస్తా' అని చెప్పారు. గత ప్రభుత్వం తెచ్చిన మంచి విధానాలను కొనసాగిస్తానని, తప్పుడు విధానాలను తొలగించి కొత్త వాటిని తీసుకొస్తానని చెప్పారు.

**మోదీకి కౌంట్‌డౌన్..**

2004 ఎన్నికల్లో 'దేశం వెలిగిపోతోంది' (ఇండియా షైనింగ్) అనే నినాదంతో నాటి ప్రధాని వాజపేయి ప్రచారం చేశారని, కానీ 2004లోనేగాక, 2009 ఎన్నిక ల్లో కూడా యూపీఏ అధినేత్రి సోనియాగాంధీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడిందని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. 'కేసీఆర్ సీఎంగా ఉండగా.. ఆయనను ఎవరూ ఓడించలేరని ప్రచారం జరుగుతుండేది. కానీ, వాస్తవానికి ఏం జరిగింది. మోదీ విషయంలోనూ అంతే. ఆయన కౌంట్ డౌన్ ఇప్పటికే స్టార్ట్ అయ్యింది. దేశానికి న్యాయం జరగాలంటే ఇండియా కూటమికి ఓటేయాలి' అని రేవంత్ పేర్కొన్నారు. అయోధ్యలో రామమందిరం

శ్రీరాముడిని విశ్వసించే హిందువులందరిదని, అది బీజేపీకి మాత్రమే పరిమితమైనది కాదని చెప్పారు. అయోధ్య రామాలయంతో బీజేపీ మత రాజకీయాలు చేస్తోందని, ఇది ఆ పార్టీకి మేలు చేయదని హెచ్చరించా రు. ఆలయ నిర్మాణం పూర్తి కాకుండా విగ్రహ ప్రాణప్ర తిష్ఠ చేయడం సరికాదని నిజమైన హిందువులు భావిస్తాం‌ని, పలువురు ఇదే విషయాన్ని చెప్పారని గుర్తు చేశారు. ఏదో ఒక రోజు అయోధ్య రామాలయాన్ని సందర్శిస్తాన న్నారు. తెలంగాణలోని భద్రాచలంలోనూ రాముని గుడి ఉందని సీఎం గుర్తు చేశారు. అయోధ్య రామాలయానికి, భద్రాచలంలోని రామాలయానికి మధ్య తన దృష్టిలో తేడా ఏమీ లేదని చెప్పారు.

# జయశంకర్ విగ్రహం ధ్వంసం చేసిన దుండగుడు... శిక్షించాలని కేటీఆర్ డిమాండ్

**మద్యం మత్తులో జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన గోవింద్ అనే వ్యక్తి**

**గోవింద్‌ను అదుపులోకి తీసుకొని విచారించిన పోలీసులు**

**నిందితుడిని కఠినంగా శిక్షించాలని డీజీపీకి కేటీఆర్ ట్వీట్**

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఓ దుండగుడు ధ్వంసం చేశాడు. శేరిలింగంపల్లి ఆల్విన్ కాలనీలో 124 డివిజన్‌లో ఈ ఘటన జరిగింది. ఎల్లమ్మబండ మెయిన్ రోడ్డులోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని మహవీర్ కాలనీకి చెందిన గోవింద్ అనే వ్యక్తి మద్యం మత్తులో మంగళవారం ఉదయం ధ్వంసం చేశాడు. తొలుత విగ్రహాన్ని కిందపడేసి... ఆ తర్వాత ఓ రాయితో విగ్రహాన్ని ధ్వంసం చేశాడు. విషయం తెలుసుకున్న పోలీసులు గోవింద్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ధ్వంసం ఘటనను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. తెలంగాణ సమాజం ఎంతగానో గౌరవించే వ్యక్తి విగ్రహాన్ని ధ్వంసం చేయడం దారుణమన్నారు. ఇలాంటి హేయమైన చర్యకు పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర డీజీపీ రవిగుప్తాకు ఎక్స్ వేదికగా విజ్ఞప్తి చేశారు.



# కేంద్రంలో అధికారంలోకి వస్తే విభజన హామీలు అమలు చేస్తాం

- మొదటి పేజి తరువాయి

ఇచ్చిన హామీలు నెరవేర్చేలా స్వామి చల్లని చూపు ఉండాలని కోరుకున్నట్టు మంత్రి చెప్పారు. హుజూరాబాద్ లో ఓ దేవాలయ నిర్మాణానికి నిధులు ఇవ్వాలని టీటీడీనీ కోరనున్నట్టు పొన్నం ప్రభాకర్ చెప్పారు. కేంద్రంలో ఏపీలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విభజన హామీలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఏపీకి ప్రత్యేక హెూదా ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి కొత్త ఓట్లు వస్తాయా వైసీపీ, టీడీపీ ఓట్లు చీలుతాయా అని భవిష్యత్ చెబుతుందని అన్నారు. విభజనతో పాటు అభివృద్ధి కావలి కానీ అలా జరగలేదని పొన్నం విమర్శించారు.

# ఏపీ పీసీసీ చీఫ్‌గా వైఎస్ షర్మిల

- మొదటి పేజి తరువాయి

ఉదారంగా స్పందించింది. ఆయనను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో ప్రత్యేక ఆహ్వానితుడిగా నియమించింది. ఇక, ఏపీ పీసీసీ చీఫ్ గా షర్మిల రాక వెనుక చాలా జరిగింది. ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికల్లో ఓట్లు చీలకూడదన్న ఉద్దేశంతో షర్మిల తన పార్టీని ఎన్నికల బరికి దూరంగా ఉంచారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. తెలంగాణలో కాంగ్రెస్ విజయం సాధించిన నేపథ్యంలో, షర్మిల త్యాగాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం గుర్తించింది. ప్రతిఫలంగా ఆమెకు ఏపీ పీసీసీ పగ్గాలు అప్పగిస్తారని కొన్నిరోజులుగా ప్రచారం జరుగుతోంది. ఇటీవల ఏపీ పీసీసీ అధ్యక్ష పదవికి గిడుగు రుద్రరాజు రాజీనామా చేయడంతో, షర్మిల నియామకం లాంఛనమేనని తెలిసిపోయింది. ఈ క్రమంలో, షర్మిల నియామకంపై కాంగ్రెస్ పార్టీ నుంచి నేడు అధికారిక ప్రకటన వెలువడింది.

# ఎన్నికలకు సై అంటున్న లక్ష్మీనారాయణ... అన్ని స్థానాల్లో జై భారత్ పార్టీ పోటీ

ఏపీలో ఇటీవలే పురుడు పోసుకున్న కొత్త పార్టీ... జై భారత్ నేషనల్ పార్టీ. సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ ఈ పార్టీ స్థాపించారు. ఉద్యోగ విరమణ తర్వాత కొన్నాళ్ల పాటు సామాజిక అధ్యయనం చేసిన లక్ష్మీనారాయణ ఆ తర్వాత జనసేనలో చేరారు. కొంత కాలానికే ఆ పార్టీ నుంచి బయటికి వచ్చి మళ్లీ ప్రజల్లోకి వెళ్లారు. ఇటీవలే ఆయన జై భారత్ నేషనల్ పార్టీ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు.

ఇక, ఏపీలో త్వరలోనే ఎన్నికల ప్రకటన రానుంది. ఈ నేపథ్యంలో, లక్ష్మీనారాయణ ఎన్నికల సమర శంఖం పూరించారు. ఏపీలోని అన్ని నియోజకవర్గాల్లో తమ పార్టీ పోటీ చేస్తుందని ప్రకటించారు. తమ జై భారత్ నేషనల్ పార్టీ తరఫున పోటీ చేసేందుకు చాలామంది ఆసక్తి చూపిస్తున్నారని వెల్లడించారు. ఎన్నికల్లో పోటీ చేస్తాం... టికెట్ ఇవ్వండి అని అడుగుతున్నారని తెలిపారు. మరో మూడ్రోజుల్లో తమ పార్టీ మేనిఫెస్టో ప్రకటిస్తున్నామని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. అభివృద్ధే ప్రధానంగా... ఉపాధి, రైతుల సంక్షేమం కోణంలో తమ మేనిఫెస్టో ఉంటుందని వివరించారు. ఇవాళ లక్ష్మీనారాయణ కోనసీమ జిల్లాలో పర్యటించిన సందర్భంగా ఈ వివరాలు తెలిపారు.

# వెంటిలేటర్‌పై తమ్మినేని వీరభద్రం!

- మొదటి పేజి తరువాయి

సభ్యులు ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలంలోని తెల్దారుపల్లి నుంచి ఖమ్మంలో ఆసుపత్రికి తరలించారు. మంగళవారం ఉదయం గుండె నిపుణుల సూచనల మేరకు ఆయన్ను వెంటిలేటర్ సపోర్టుతో హైదరాబాద్‌లోని ఏఐజీ హాస్పిటల్‌కు తరలించారు. ఆయన గుండె అసాధారణ స్థాయిలో కొట్టుకుంటోందని, మూత్రపిండాలు పనిచేయకపోవడం వల్ల ఊపిరితిత్తులలో ద్రవం చేరడంతో ఇన్వేసివ్ వెంటిలేషన్ ఏర్పాటు చేయాల్సి వచ్చిందని ఆస్పత్రి వర్గాలు నేడొక ప్రకటనలో పేర్కొన్నాయి. క్రిటికల్ కేర్ నిపుణులు, కార్డియాలజిస్టులు, ఎలక్ట్రోఫిజియాలజిస్టులు, నెఫ్రాలజిస్టులు, పల్మోనాలజిస్టులతో కూడిన మల్టీ డిసిప్లినరీ బృందంతో పాటు డాక్టర్ సోమరాజు, డాక్టర్ డీఎన్ కుమార్ మార్గదర్శకత్వంలో ఆయనకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. తమ్మినేని గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నారని, ఆయన ఆరోగ్యం గురించి ఆందోళన అవసరం లేదని సీపీఎం రాష్ట్ర కమిటీ నేడొక ప్రకటనలో పేర్కొంది. పార్టీ నాయకులు, సానుభూతిపరులు ఆసుపత్రి వద్దకు రావొద్దని, వైద్యులకు సహకరించాలని కోరింది.

**హరీశ్ రావు పరామర్శ**

ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తమ్మినేని వీరభద్రంను బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మంగళవారం పరామర్శించారు. తమ్మినేని ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. తమ్మినేని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# సర్పంచులకు పెండింగ్ బిల్లుల సమస్య

- మొదటి పేజి తరువాయి

అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. సర్పంచుల పదవీకాలం ముగుస్తున్న నేప?థ్యంలో మంగళవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సర్పంచులకు ఆత్మీయ సత్కారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. పల్లెల దశ, దిశ మార్చిన సర్పంచులకు సలాం అని, దశాబ్దాలపాటు దగా పడ్డ తెలంగాణ పల్లె దేశం ముందు సగర్వంగా కాలర్ ఎగిరేసేలా చేసిన మహాయజ్ఞంలో మనసు పెట్టి పనిచేసిన సర్పంచులకు హ్యాట్సాఫ్ అని కొనియాడారు. పదవులు వస్తాయి పోతాయని, పదవీ కాలంలో ప్రజలు యాది చేసుకునే విధంగా పనిచేశామా.. లేదా? అనేదే ముఖ్యమని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా ఇప్పటికి పల్లెల్లో చాలామంది కేసీఆర్ ముఖ్యమంత్రిగా లేరా? అని మాట్లాడుకోవడం అంటే పేదలకు, రైతులకు మంచి చేయడం, ఊర్లు, పట్టణాలు బాగు చేయడం వల్లే మంచి పేరు వచ్చిందని పేర్కొన్నారు. దేశానికి పల్లెలు పట్టుకొమ్మలని మహాత్మాగాంధీ కన్న కలలను సాకారం చేసిన నేల తెలంగాణ అన్నారు. ఆనాడు ఒక కవి రాసిన పల్లె కన్నీరు పెడుతుంది.. అనే పాట గుండెలను ద్రవింపజేసిందని, ఎట్లా ఉన్న పల్లెలు, చెరువులు ఎట్లా నాశనమయ్యాయని చిరాకు వచ్చి ప్రభుత్వాన్నే కూల్చిందని చెప్పారు. ప్రస్తుత సర్పంచులు, వారి పిల్లలు, వారి ఊరు తెలంగాణ బిడ్డలు గర్వపడే విధంగా పనిచేశారని కొనియాడారు. తెలంగాణ అభివృద్ధిపై గతంలో దేశంలోని ఇతర పార్టీల నాయకులను తాను సవాల్ చేశానని గుర్తు చేశారు. ఏ రాష్ట్రానికైనా వస్తానని.. తెలంగాణలో ఉన్నట్లు నర్సరీలు, డంపింగ్ యార్డులు, అంతిమ కార్యక్రమాలు సంస్కారవంతంగా జరిగే విధంగా వైకుంఠధామాలు ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించినట్లు చెప్పారు.

## క్రీడా స్ఫూర్తితో లక్ష్యాలను చేరుకోవాలి మొండోని రాయి తండా గ్రామ యువకులు



శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 16:(సి కె న్యూస్) మొండోని రాయి తండా లో నిర్వహించిన ప్రీమియర్ లింగ్ సిజాన్ - 01టోర్నమెంట్ కు హాజరైన టోర్నమెంట్ ను నిర్వహించిన సుగుణ రవి నాయక్ అభినందించారు.ప్రీమియర్ లీగ్ -1 లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో యువత ముందుకు సాగి లక్ష్యాలను చేరుకోవాలని మొండోనీ రాయి తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గంలోని మొండోని రాయి తండాలో సోమవారం జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ లో ముఖ్య అతిథిగా ఏబీవీ హాస్పిటల్ జుబేర్ మరియు రవీందర్ జుబేర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం కావలసిన సహాయం చేస్తానని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన గెలుపొందిన టీంకు ట్రోఫీను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహాభావనని పెంపొందించి, శారీరక మానసిక ఆరోగ్యానికి దోహద పడతాయని అన్నారు. స్థానిక యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని జీవితంలో ఎదగాలని ఆకాంక్షించారు. బెస్ట్ ప్లేయర్ గా టోర్నమెంట్లో లో అంగోత్ నితిన్ నాయక్ కార్తీక్ నాయక్ గెలుపొందిన టీం ను ఆయన అభినందించారు. గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం అందిస్తామని, క్రీడాకారులకు తమ వంతు సహకారం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బుజ్జి బాబు,సర్పంచ్ సుగుణ రవి ,డిప్యూటీ సర్పంచ్ మంగ్య నాయక్ గ్రామా పెద్దలు నేనావత్ దేశ్య నాయక్ అంగోత్ కుమార్ నాయక్. శంకర్ సూర్య నాయక్ %ూ%. దేశియా బాబు శంకర నేరు నాయక్ రాజు నాయక్ పేద ఎత్తున పాల్గొన్నారు ..

## ఘనంగా ఉక్కు మహిళ మాయావతి జన్మదిన వేడుకలు

- బీఎస్పీ మండల అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్




సి కె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) జనవరి 16:ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఉక్కు మహిళ కుమారి మాయావతి గారి 68వ జన్మదిన వేడుకలు మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మండల కేంద్రంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం బస్టాండ్ సమీపంలో జాతీయ రహదారిపై మాయావతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తగరం సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ప్రస్తుత మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి బెల్ట్ షాపులు తీసేయడం పట్ల సంతోషంగా ఉందన్నారు. రాబోయే ఎంపీ ఎన్నికలలో మద్యం పంచకుండా ప్రచారం చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జరగాలంటే బహుజన సమాజ్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. రాబోయే రోజుల్లో అన్ని వర్గాల ప్రజల మద్దతు బిఎస్పీకే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఐతరాజు అభయేందర్, మున్సిపల్ అధ్యక్షుడు సుక్క లింగస్వామి, మునుగోడు నియోజకవర్గ నాయకులు కత్తుల పరమేష్, మున్సిపల్ ఉపాధ్యక్షుడు కత్తుల నరసింహ, మండల ఉపాధ్యక్షుడు మాద రమేష్, మండల కోశాధికారి ఎర్ర ధానయ్య, తగరం నరసింహ, రాములు, బుగ్గ రాములు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన



ఖమ్మం సి కె న్యూస్: తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం జిల్లాలో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పర్యటనలో భాగంగా ఉదయం పదకొండు గంటలకు నేలకొండపల్లి మండలంలోని బోదులబండ, నేలకొండపల్లి గ్రామాల్లో, మధ్యాహ్నం పన్నెండు గంటలకు కూసుమంచి మండల కేంద్రంలో, ఒంటిగంటకు తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు, పాతర్లపాడు, జింకలగూడెం గ్రామాల్లో, మధ్యాహ్నం మూడు గంటలకు ఖమ్మం రూరల్ మండలంలోని చింతపల్లి గ్రామంలో, మూడున్నర గంటలకు ఖమ్మం నగరంలోని రాపర్తినగర్ ప్రాంతాల్లో పర్యటిస్తారని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో జరిగే పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తారని తెలిపారు. అదేవిధంగా ఇటీవల చనిపోయిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించి ఓదారుస్తారని పేర్కొన్నారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అందుబాటులో ఉంటారని దయాకర్ రెడ్డి తెలిపారు.

# క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేసిన "గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి"





- యువకులు క్రీడల్లో రాణించాలి
- యువకులు ఫోన్లకు, సినిమాలకు బానిసలు కాకూడదు క్రీడల్లో ముందుండాలి
- యువత స్వామి వివేకానంద ను భగత్ సింగ్ లను ఆదర్శంగా తీసుకోవాలి
- కొల్లాపూర్ మాజీ ఎంపీపీ గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి

సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్: కొల్లాపూర్ మండలం మాచినేని పల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గత మూడు రోజుల నుంచి నడుస్తున్న ఈ క్రికెట్ పోటీలు కీ.శే. గాదెల రత్న ప్రభాకర్ రెడ్డి జ్ఞాపకార్థంగా కొల్లాపూర్ మాజీ ఎంపీపీ గాదెల సుధారాణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది అలాగే మంగళవారం చివరి రోజు కావున గెలిచిన క్రీడాకారులకు మాచినేని పల్లి ప్రీమియర్ లీగ్ (ఎంపీఎల్) బహుమతుల పంపిణీ చేయవలసిన రోజు కాబట్టి కార్యక్రమంలో పాల్గొన్న గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి అనంతరం క్రీడా పోటీలు ప్రారంభించి అనంతరం ముగించిన తర్వాత గెలిచిన వారికి ఆమె బహుమతులు ప్రధానం చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించాలని , అలాగే యువత సినిమాలకు ఫోన్లకు బానిసలు కాకుండా క్రీడల్లో రాణించి దేశంలో క్రీడలు ఆడే అంత స్థాయికి ఎదగాలని ఆమె సందర్భంగా మాట్లాడుతూ తెలిపారు అలాగే దేశంలో క్రీడలాడుతున్నటువంటి వారు కూడా మొదట గ్రామాల్లో ఆడిన వారే అని యువతకు మంచి మాటలు చెప్పడం జరిగింది. అలాగే ప్రతి ఒక్క యువకుడు క్రీడలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె యువకులను కోరారు అలాగే స్వామి వివేకానందను యువకులందరూ ఆదర్శంగా , స్ఫూర్తిగా తీసుకోవాలని ఆమె కోరడం జరిగింది అదేవిధంగా దేశానికి పట్టు కొమ్మలు గ్రామాలు అదే గ్రామాల నుంచి అనేకమంది క్రీడాకారులు దేశం కోసం ఆడుతున్నారని వారినీ సందేశించారు తను ఇంతకు ముందుకు పోలీస్ రిక్రూట్మెంట్ కోసం యువకులు కొంతమంది తమను రన్నింగ్ కోసం ట్రాక్ అడగడం జరిగిందనీ మరో మారు ఆమె గుర్తు చేయడం జరిగింది వెంటనే వారు అడిగిన వెంటనే కాదనకుండా వారికి ట్రాక్ ఏర్పాటు చేయడం జరిగిందనీ ఆమె ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది తదనంతరం స్వామి వివేకానంద యువజన సంఘం సభ్యులు యువకులు శాలువాతో ఆమెకు ఘనంగా సత్కరించారు

ఈ కార్యక్రమాని విజయవంతం చేసినటువంటి మాచినేనిపల్లి గ్రామ యువకులకు క్రీడాకారులకు కృతజ్ఞతలు తెలియజేశారు

కార్యక్రమంలో గ్రామంలోని యువకులు మరియు గ్రామ పెద్దలు మరియు స్వామి వివేకానంద యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

## బండ లాగుడు పోటీల కార్యక్రమంలో పాల్గొన్న "మంత్రి జూపల్లి"

రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు





సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్: కొల్లాపూర్ నియోజక వర్గంలోని పెద్ద కొత్తపల్లి మండలం పెద్ద కార్పముల గ్రామంలో రాష్ట్ర స్థాయి వృషభరాజుల బండలాగుడు పోటీలకు హాజరైన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అనంతరం మంగళవారం ఆయన రైతులకు సంక్రాంతి పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి జూపల్లికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రైతులు ఎంతో ఇష్టంగా వృషభ రాజులను చిన్నగా ఉన్నప్పటి నుంచి కంటికి రెప్పల కాపాడుకుంటూ బండలాగుడు పోటీలకు సిద్ధం చేస్తుంటారు.ఇలాంటి పోటీలలో మంచి ప్రదర్శన కనబర్చినప్పుడు ఆ రైతు పడే సంతోషం వెల కట్టలేనిది అని ఆయన మాట్లాడుతూ అన్నారు అలాగే కనుమ పండుగ అంటేనే రైతులది కేవలం రైతుల కొరకే ఈ కనుమ పండుగ జరుపుకుంటారని ఆయన రైతుల యొక్క ప్రత్యేకత గురించి ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది అలాగే ప్రతి సంవత్సరం సంక్రాంతి కనుమ రోజు రైతులు ఇదే ఉత్సాహంతో ప్రతి సంవత్సరం కూడా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన రైతులను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల,వివిధ గ్రామాల ప్రస్తుత,మాజీ ప్రజాప్రతినిధులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే పాయం ను మర్యాదపూర్వకంగా కలిసిన గణేష్ రెడ్డి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 16, పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ను ఆయన నివాసంలో ఐఎన్ టియూసి నాయకులు, గణేష్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రానున్న ఎంపీ ఎలక్షన్ లలో కాంగ్రెస్ పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థలు పార్లమెంటరీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్తశక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ఐ ఎన్ టియూ సి హయాంలో కార్మికులకు జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ముందుకు సాగుతామన్నారు. మహబూబాద్ పార్లమెంట్ సీటును కాంగ్రెస్ అభ్యర్థి కైవసం చేసుకొవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త రానున్న ఎన్నికలే లక్ష్యంగా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

## సామాజిక సేవా గుణాన్ని చాటిన పికె ఓ సీ -2 డంపర్ మెయింటెనెన్స్ కార్మికులు.

- ఆపదలో ఆదుకోవడమే నిజమైన పండుగ.
- అగ్ని ప్రమాదంలో గృహం దగ్ధమైన బాధిత.
- కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన పికె ఓ సీ -2 సింగరేణి డంపర్ మెయింటెనెన్స్ కార్మికులు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 16,డిసెంబర్ 30 2023 న కరకగూడెం మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన దొడ్డి సమ్మయ్య అనే వ్యక్తి ఇళ్ళు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదవశాత్తు కాలిపోయింది. విషయం తెలుసుకున్న సింగరేణి పీకే ఓసీ 2 కార్మికులు బాధిత కుటుంబానికి సింగరేణి అధికారులు రాజారావు డీజీఎం మరియు సింగరేణి యూనియన్ ఏఐటియుసి మణుగూరు ఏరియా బ్రాంచ్ సెక్రెటరీ వై రా%శీ% గోపాల్ చేతుల మీదుగా 15000 రూపాయలు మరియు 25 కేజీ ల బియ్యం ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ రా%శీ% నరసయ్య,ఐ ఎన్ టి యు సి నాయకులు ఎన్ జీవరత్నం, వెంకటరత్నం మరియు సెక్షన్ పి అధికారి .నారాయణ , బి . శ్రీనివాస్, అబ్దుల్ రావూఫ్, ఎం .సుధాకర్ తాజుద్దీన్,నరేష్ , నవీన్ మరియ సామాజిక కార్యకర్త కర్నె .రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై. రాంగోపాల్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే నిజమైన పండగ అని ఇటువంటి సేవా కార్యక్రమాలను ముందు ఉండి నడిపిస్తున్నదుకు అలుగొలు నరేష్ మరియు లింగాల.నవీన్ లను ఆయన అభినందించారు, అగ్ని ప్రమాద బాధిత కుటుంబం కూడా దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## భవన నిర్మాణ వర్కర్స్ యూనియన్, నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ.

- ఆవిష్కరించిన పినపాక ఎమ్మెల్యే పాయం వేంకటేశ్వర్లు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 16,మంగళవారం మణుగూరు ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా , అశ్వాపురం మండలం మొండికుంట గ్రామం ఏఐటీయూసీ అనుబంధ సంస్థ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ యొక్క కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశమంతటా రామనామం.



**బిజెపి నాయకురాలు బానోతు విజయలక్ష్మి.**

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 16,దేశంలో రామనామం మారుమోగుతుందని బిజెపి నాయకురాలు బానోతు విజయలక్ష్మి అన్నారు. దేశమంతటా శ్రీ రాముడి అక్షింతలు ఇంటింటికి చేరుతున్నాయని అంగరంగ వైభవంగా అయోధ్యలో శ్రీరాముడి గుడి ప్రారంభోత్సవానికి దేశ నలుమూలన నుండి తరలి వస్తారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెంలో ఈరోజు శ్రీరాముడి అక్షింతలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పంపిణీ చేశారు. అక్షింతలు పంపిణీలో తాను పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని ప్రధాని నరేంద్ర మోడీ,హెూం మంత్రి అమిత్ షా నేతృత్వంలో భారతదేశ అగ్రగామిగా నిలువబోతుందన్నారు.

# వడాయిగూడెం గ్రామంలో ఘనంగా ముగ్గుల పోటీలు






- ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను ప్రధానం చేసిన గ్రామ సర్పంచ్
- గుండు మనీష్ గౌడ్

**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 16 :**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామంలో మంగళవారం రోజు కనుమ పండుగను పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ ఆధ్వర్యంలో టి యు డబ్ల్యు జె రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్,ఎంపిటిసి రాంపల్లి కృష్ణ గౌడ్ సారథ్యంలో గ్రామ బొడ్రాయి సెంటర్లో సర్పంచ్ మనీష్ గౌడ్ నేతృత్వంలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో గ్రామ మహిళలు సుమారు 120 మంది మహిళలు ముగ్గులు వేశారు.ఇందులో భాగంగా ఒక కమిటీని ఏర్పాటు చేసి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులతో పాటు స్ప్రెషర్ కుక్కర్లు,ముత్యాల హారాలు,స్మార్ట్ గడియారాలతోపాటు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి మహిళకు సుమారు 500 విలువగల చీరలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మనీష్ గౌడ్ మాట్లాడుతూ ముందుగా గ్రామ ప్రజలకు భోగి,సంక్రాంతి ,కనుమ పండుగల శుభాకాంక్షలు తెలియజేశారు. పోటీలలో ప్రథమ బహుమతి 15 తులాల వెండిని రంగా శిరీష అంజమ్మ అందుకోగా , ద్వితీయ బహుమతిని కళ్లెం ప్రవళిక పది తులాల వెండిని అందుకోగా , తృతీయ బహుమతిని తాడెం సునీత ఐదు తులాల వెండిని అందుకున్నారు. బబ్బురి మమత , కోట ఉమారాణి , మచ్చ వానిలు ముత్యాల హారాల బహుమతులను అందుకున్నారు.రంగ జ్యోతి , కళ్యాణి,బబ్బూరి అన్నపూర్ణలు 12 లీటర్ల ప్రెజర్ కుక్కర్ లను అందుకున్నారు.నీల ప్రియాంక,కొత్త సత్యమ్మ భాగ్య,వల్లాల రేణుకలు స్మార్ట్ వాచీలను బహుమతులను గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ నెల తో సర్పంచుల కాలం ముగియడంతో గ్రామ అభివృద్ధికి సహకరించిన గ్రామ ప్రజలకు,వార్డు సభ్యులకు,కో ఆప్షన్ సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి మహిళకు సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ , గుండు ముత్తయ్య గౌడ్ , సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ గౌడ్ ,బిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్య యాదవ్,బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు బబ్బురి సురేష్ గౌడ్ చేతుల మీదుగా 500 విలువగల చీరలను అందజేశారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు బబ్బురి సుమన్ గౌడ్,ప్రధాన కార్యదర్శి నీలా అంజనేయులు,కోశాధికారి గుండు రవి,ఉత్సవా కమిటీ సభ్యులు నోముల నరసింహా (సీఈఓ)మాటూరు శంకర్, పబ్బాల చిన్న,కోఆప్షన్ సభ్యులు కళ్లెం కృష్ణ గౌడ్,బబ్బురి పెద్ద సురేష్ గౌడ్,రాజేంద్ర , కోట్ల చంద్రశేఖర్ (సీఎం) ఎస్సీ సెల్ అధ్యక్షుడు కోట సుధాకర్,చుక్కల మల్లయ్య , కళ్లెం సాగర్,కోట లక్ష్మయ్య ,అంజయ్య , యాదయ్య,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణా నది వంతెనను మరమ్మత్తు పనుల కారణంగా మూసివేత

- మహబూబ్ నగర్ నుండి రాయచూరు వేలే వారు కృష్ణా నది వంతెన 17 జనవరి, 2024 నుండి 45 రోజుల వరకు మూసివేయబడుతుంది
- ఇది %చీన%-167, కృష్ణా మండలం (నారాయణపేట జిల్లా) వద్ద ఉంది.
- జిల్లా పోలీస్ కార్యాలయం మహబూబ్ నగర్
- ప్రత్యయమార్గాలు చూస్కోండి




**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 16:(సి కే న్యూస్)**
బుధవారం రోజు అనగా 17/01/2024 నుండి 45 రోజుల వరకు, %చీ౧%-167 పై కృష్ణ మండలం (నారాయణపేట జిల్లా) వద్ద ఉన్న కృష్ణా నది వంతెనను మరమ్మత్తు పనుల కారణంగా మూసివేశారు, ట్రాఫిక్ మళ్లింపు వుందని జిల్లా ఎస్పీ శ్రీ హర్షవర్ధన్, %ఖూా% గారు తెలిపారు, కావునా దిగువ పేర్కొన్న విధంగా ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయి.

1. హైదరాబాద్ నుండి రాయచూరు: వాహనదారులు జడ్చర్ల, భూత్‌పూర్, అడ్డకల్, కొత్తకోట, పెబ్బేరు, ఎర్రవల్లి ఎక్స్‌రోడ్, గద్వాల్ టౌన్, ధరూర్, రాయచూర్ మీదుగా రాయచూర్ వెళ్లవచ్చు.
2. నాగర్‌కర్నూల్ నుండి రాయచూర్: వాహనదారులు బిజినేపల్లి, భూత్‌పూర్, అడ్డకల్, కొత్తకోట, పెబ్బాయిరు, ఎర్రవల్లి ఎక్స్‌రోడ్, గద్వాల్ టౌన్, ధరూర్, రాయచూర్ మీదుగా రాయచూర్ వెళ్లవచ్చు.
3. మహబూబ్‌నగర్ నుండి రాయచూర్: వాహనదారులు మహబూబ్‌నగర్ టౌన్, భూత్‌పూర్, అడ్డకల్, కొత్తకోట, పెబ్బేర్, ఎర్రవల్లి ఎక్స్‌రోడ్, గద్వాల్ టౌన్, ధరూర్, రాయచూర్ మీదుగా రాయచూర్ వెళ్లవచ్చు.

పై మార్గాల గుండా వెళ్లే వాహనాలు దయచేసి ట్రాఫిక్ మళ్లింపులను గమనించి ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు సహకరించ గలరని మనవి.

# ఆర్చరీ క్రీడల్లో గోల్డ్ మెడల్ సాధించిన చుంచ్చు వంశీని సన్మనిచ్చిన ఎమ్మెల్యే పాయం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 16,**
మణుగూరు ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు కరకగూడెం మండలం, మొగలితోగు గ్రామానికి చెందిన, చుంచు వంశీ, ఇటీవల జరిగిన నేషనల్ మీట్, ఆర్చరీ క్రీడల్లో, గోల్డ్ మెడల్ సాధించిన సందర్భముగా చుంచు వంశీని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు
పాయం మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం నుంచి నేషనల్ మీట్ ఆర్చరీ క్రీడల్లో గోల్డ్ మెడల్ సాధించినటు వంటి చుంచు వంశీని ,యువత ఆదర్శంగా తీసుకోవాలని యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు, క్రీడల్లో ప్రతిభను చూపించిన చుంచు వంశీకి,అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని పాయం భరోసా ఇచ్చారు.
ఈ యొక్క కార్యక్రమానికి కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎర్ర సురేష్ , గొగ్గలి రవి, పూనం బిక్షపతి, తోలేము,అర్జున్ , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

# మంత్రివర్గంలోకి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం (సి కే న్యూస్ )**తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ లోకీ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు చోటు కల్పిస్తున్నారన్న ప్రచారం జరుగు తోంది. సంక్రాంతి పండుగ తర్వాత క్యాబినెట్ విస్త రణలో ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వనున్నట్టు తెలిసింది. సీఎం రేవంత్ రెడ్డి తో శంకర్ సన్నిహితంగా ఉండటంతో పాటు పార్టీ అధికారంలోకి రాకముందు పార్టీ పరంగా జిల్లాలో రేవంత్ రెడ్డి ఏ పని అప్పగించినా బాధ్యతతో చేసేవారన్న పేరుంది.పదేళ్లుగా షాద్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పునరు జ్జీవం పోయడంలో శంకర్ పాత్ర కీలక. నియోజకవర్గంలో బలంగా ఉన్న బీఆర్ఎస్ ను ఓడించి ఎమ్మెల్యే సీటును కైవసం చేసుకోవడంతో వీర్లపల్లి శంకర్ పై సీఎం రేవంత్ రెడ్డికి మరింత అభిమానం పెరిగిందని సమాచారం. కాగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రజక సామాజికవర్గం నుంచి ఒక్క బసవరాజు సారయ్య తప్ప వేరే ఎవరికీ మంత్రి పదవి దక్కలేదు. వీటన్నింటినీ పరిగణ లోకి తీసుకొనే రజక సామాజికవర్గానికి చెందిన వీర్లపల్లి శంకర్ ను తెలం గాణ మంత్రివర్గం లోకి తీసుకోనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# స్వయం పాలనకై ఉద్యమించాలి

- రిలే నిరాహారదీక్షలు దీక్షను జయప్రదం చేయండి-జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి



**సీకే న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండల ప్రతినిధి ప్రశాంత్ జనవరి 16.**ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం ఆర్ ఎం బి గెస్ట్ హౌస్ ఆవరణంలో జీఎస్పీ అత్యవసర సమావేశం జి ఎస్ పి ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిఎస్టి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర మాట్లాడుతూ. ఐదవ షెడ్యూల్ భూభాగమంత కలిపి ఆదివాసులకు ప్రత్యేకమైన స్వయంపాలన ఏర్పాటు చేయాలని 22-1-2024 నా భద్రాచలం ఐటీడీఏ ఎదుట ఒక్కరోజు దీక్షను విజయవంతం చేయాలని ఆదివాసి సమాజానిమి పిలుపునిచ్చారు,ఐదవ షెడ్యూల్ ప్రకారంగా ఆదివాసుల పార్లమెంటు చట్టాలను అమలు చేయాలని వలస గిరిజనేతరులను మైదాన ప్రాంతానికి తరలించాలని ఆయన డిమాండ్ చేశారు ,వలస గిరిజనేతరుల వలన ఆదివాసీల అశిత్వం దెబ్బతింటుందని ఏజెన్సీ ప్రాంతంలోకి వలస గిరిజనేతర్లు దౌర్జన్యంగా వచ్చి ప్రభుత్వ భూములను దౌర్జన్యంగా క్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నప్పటికీ అధికార యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరు ఎట్టినట్లుగా వ్యవహరిస్తున్నారని, అందుకే ఆదివాసులకు ప్రత్యేకంగా స్వయంపాలన ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు,ఐక్యరాజ్యసమితి చెబుతున్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసులపై చవితి తల్లి ప్రేమ చూపుతున్నారని ఆయన అన్నారు,ఒక్కరోజు దీక్షకు ముఖ్య అతిథులుగా శ్రీ సోంది వీరయ్య గారు హాజరవుతారని తెలిపారు,ఈ సమావేశంలో జిఎస్పి ములుగు జిల్లా నాయకులు రేగ గణేష్ కనితి వెంకటకృష్ణ,మట్టి రమేష్ చింత మోహన్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు ఆర్యవైశ్య సంఘం ఘన సన్మానం






**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 16 :**యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం రోజున ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అభినందన ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ముందుగా వాసవి కన్యాక పరమేశ్వరి అమ్మవారి చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం శివాలయం అర్చకుడిచే ప్రత్యేక ఆశీర్వచనం ఆర్యవైశ్య సంఘం సభ్యులు అందజేశారు. అనంతరం ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బీర్ల ఐలయ్యని సన్మానించారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కాల్వ సుజాత,ఎంపీపీ చీర శ్రీశైలం,ఆత్మకురు జడ్పిటిసి నరేందర్ గుప్తా,మున్సిపల్ కౌన్సిలర్ ముక్యర్ల మల్లేష్,యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్,మాజీ ఉపసర్పంచ్ భరత్ గౌడ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంధారపు భిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాలు ఢీ ఒకరు మృతి...



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 16 :**ఆలేరు మండలం గోలనుకొండ గ్రామం కుమ్మరి కుంట మలుపు వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఒకటి ఒకటి ఢీకొట్టడం తో ఒకరు మృతి చెంది మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి.ఆలేరు సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ ఐ) వెంకట శ్రీను తెలిపిన వివరాల ప్రకారం... యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన సీస మహేష్ (30 సం!!) సోమవారం మధ్యాహ్నం సమయంలో తన అత్త వారిల్లు అయినటువంటి గొలనుకొండ గ్రామానికి పండుగకు వచ్చి వెళ్తున్న తరుణంలో గ్రామ సమీపంలో ఉన్నటువంటి కుమ్మరి కుంట మలుపు వద్ద జనగాం జిల్లా కుందారం గ్రామానికి చెందిన ఎల్లల నరేష్ యువకుడు పల్సర్ బండి అతివేగంతో వచ్చి మహేష్ ఫ్యాషన్ ప్రో బండిని ఢీకొట్టడంతో మహేష్ కు తలకు తీవ్ర గాయాలు కావడంతో దగ్గరలో ఉన్న స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమంగా ఉందని గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లమని చెప్పగా మార్గమధ్యంలో మహేష్ మృతి చెందాడు.మృతుడికి ఇద్దరమ్మాయిలు,ఒక కుమారుడు.ఇట్టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

# ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సుదర్శన వైష్ణవి ముగ్గు.....



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్)

**జనవరి 16 :**ధనుర్మాసం ముగింపు గోదాదేవి కళ్యాణం సందర్భంగా ఆదివారం సంక్రాంతి రోజు రాజపేటకు చెందిన సుదర్శన వైష్ణవి ముంగిట్లో వేసిన ముగ్గు అందరికీ ఆకర్షణీయంగా ఉంది.దాదాపు నాలుగున్నర దశాబ్దాలుగా హరిదాసు వృత్తిని కొనసాగించిన రేపాక మురళి కూతురు భాగ్యలక్ష్మి కుమార్తె అయిన సుదర్శన వైష్ణవి ఇంటి ముందు ఈ ముగ్గుని వేశారు.గోదాదేవి అమ్మవారు సూర్యునికి నమస్కారం చేస్తున్న ఆకృతిలో ఈ అందమైన ముగ్గును అవసరమైన రంగులు అద్ది ఆకర్షణీయంగా వేశారు.సోషల్ మీడియాలో ఈ ముగ్గు అనేకమంది ప్రశంసలను పొందింది తాతకు తగ్గ మనమరాలుగా తల్లికి తగిన కూతురుగా ఇలా పలువురు వైష్ణవిని అభినందించారు.ఈ ముగ్గు యొక్క అర్థం సూర్యుడు దక్షిణాయనం నుండి మకర సంక్రాంతి నుండి ఉత్తరాయణంలోకి ప్రవేశించేటువంటి సందర్భంలో గోదాదేవి సూర్య భగవానునికి నమస్కారం చేసి విష్ణుమూర్తిని వేడుకునీ ప్రజలందరూ సుఖశాంతులతో పాడిపంటలతో కలకాలము కలకాలము ఉండాలని గోదాదేవి వేడుకుంటుందని వైష్ణవి వివరించారు...

# ముగ్గుల పోటీ విజేతలకు బహుమతి ప్రధానం



వలిగొండ సి కే న్యూస్ :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని మాందాపురం గ్రామంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా సోమవారం సోలిపురం శ్రీకాంత్ రెడ్డి సౌజన్యంతో ముగ్గుల పోటీ నిర్వహించారు. ప్రథమ బహుమతి పొందిన పల్సం బిందుకు 10016 నగదు, ద్వితీయ బహుమతి కుసంగి పారిజాతకు 5016 నగదు, తృతీయ బహుమతి కుసంగి ప్రణయకు 2500 నగదును అందజేశారు. అనంతరం సోలిపురం శ్రీకాంత్ రెడ్డి సతీమణి రేష్మిత రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి, సోలిపురం ఉపేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుసంగి రాములు, బోయపల్లి యాదిరెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతలకు విందు ఇచ్చిన మాలోత్ నెహ్రూ నాయక్.



డోర్నకల్ సి కే న్యూస్ : డోర్నకల్. వరంగల్ మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత రామ సహాయం సురేందర్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి లకు డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్ నేత మాలోత్ నెహ్రూ నాయక్ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని విందు ఇచ్చారు. కురవి మండలంలోని లింగ్యా తండాలోతన స్వగృహంలో నెహ్రూ నాయక్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాబోయే పార్లమెంటు ఎన్నికలపై నేతలు అందరూ చర్చించుకున్నారు వారికి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించి మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్ , సంజయ్ నాయక్, రాజ్య నాయక్, ఈ కార్యక్రమంలో కురివి మండల అధ్యక్షులు వీరభద్ర, గుగులోతు శ్రీను, లాలూ నాయక్ శ్రీను, డోర్నకల్ మండలం అధ్యక్షులు జగదీష్, తారాచంద్, భూక్యా హన్మంతు నాయక్,తదితరులు కాంగ్రెస్ నేతలను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## ఉత్కంఠ భరిత మ్యాచ్లో కాంగ్రెస్ పార్టీ నాయకులపై విజయం సాధించిన ప్రెస్ క్లబ్ టీం



సి కే న్యూస్ :పిట్లం మండల కేంద్రంలోని బ్రహ్మంగారి గుడి ఆలయం ముందు మైదానంలో సంక్రాంతి పండుగ సందర్భంగా వివేకానంద స్కూల్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకుల టీం వర్సెస్ ప్రెస్ క్లబ్ టీం ల మ్యాచ్ నిర్వహించారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ నాయకుల టీం కెప్టెన్ అడ్వకేట్ రాంరెడ్డి, ప్రెస్ క్లబ్ టీం కెప్టెన్ షేక్ మహబూబ్ సాక్షి రిపోర్టర్ ఇద్దరి మధ్య టాస్ వేయగా ప్రెస్ క్లబ్ కెప్టెన్ మహెబూబ్ టాస్ గెలిచారు. టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న ప్రెస్ క్లబ్ టీం ఆరు ఓవర్లలో 85 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన కాంగ్రెస్ నాయకుల టీం 6 ఓవర్లలలో 50 పరుగులు మాత్రమే చేసింది. దీంతో ప్రెస్ క్లబ్ మహబూబ్ టీం 35 పరుగుల తేడాతో విజయం సాధించింది. టోర్నమెంట్ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విజేత జట్టుకు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు చేతుల మీదుగా బహుమతులను అందజేస్తామని పేర్కొన్నారు.

# హరిదాసు భాగ్యలక్ష్మి కి ఘనంగా సత్కారం...



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 16 ప్రభాతవార్త ధనుర్మాసంలో వేకువ జామున గోదాదేవి వచనాలతో సంకీర్తనలు చేస్తూ సంక్రాంతి వరకు ముగింపు చేసిన హరిదాసు రేపాక మురళి కూతురు భాగ్యలక్ష్మి కి గ్రామస్తులు తోచిన విధంగా సత్కారం చేశారు. ఈ సందర్భంగా పలువురు భాగ్యలక్ష్మి ఆహ్వానిస్తూ తోచిన విధంగా చీర,నగదు, బియ్యంను అందజేసి శ్రీ స్వామి వారి ఆశీస్సులు పొందారు. మార్గశిర మాసంలో గ్రామంలో హరిదాసు సంకీర్తనలతో భాగ్యలక్ష్మి తన తల్లితో కలిసి చేపట్టడం పట్ల గ్రామానికి ప్రజలకు ఎంతో సంతోషం మేలు కలుగుతోందని పలువురు తెలిపారు. తీవ్రమైన చలిలో భాగ్యలక్ష్మి సంకీర్తనలతో గ్రామంలో తిరగడం గొప్ప విషయమని అభినందించారు. ఈ సందర్భంగా సట్టు తిరుమలేశ కూతురు వసుంధర అల్లుడు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు భాగ్యలక్ష్మి ఆమె తల్లి కి దక్షిణ అందించి ఆశీర్వాదం పొందారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను సన్మానించిన రాజపేట మండల ఆర్యవైశ్యులు...

సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 16 :రాజపేట మండల ఆర్యవైశ్యులు మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, టిపిసిసి అధికార ప్రతినిధి,ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం కోశాధికారి కల్వ సుజాత లను ఘనంగా ఘనంగా సన్మానించారు. యాదగిరిగుట్టలో ఆలేరు నియోజకవర్గస్థాయి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బీర్ల ఐలయ్య అభినందన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో రాజపేట మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పుల్లూరు ఉపేందర్, పెద్ది బుచ్చిలింగం,పెద్ది బుచ్చయ్య, ఉప్పల రమేష్,ఉప్పల సిద్ధి లింగం,గంగిశెట్టి శివశంకర్,మార్త వెంకటేశం, నంగునూరు రాజేశ్వర్, బెజ్జాల రమ్య ఈశ్వర్, %శ్రీ%బెజగం రాజేశ్వర్,పెద్ది సంతోష్,బెజగం చంద్రశేఖర్,ఉప్పల సిద్ధి లింగం బిజ్జాల విశ్వనాథం,బిజ్జాల రమేష్, చెట్లపల్లి శ్రీధర్,బిజ్జాల భవాని రమేష్,ఉప్పల సంధ్యారాణి,బిజ్జాల లలిత, బెజ్జాల సంతోషి,ములుగు సోమలింగం,నంగునూరు కృష్ణమూర్తి తదితరులున్నారు. రాజపేట మండలం నుండి



నియోజకవర్గస్థాయిలో అధిక సంఖ్యలో 70 మందికి పైగా ఆర్యవైశ్యులు పాల్గొనడం పట్ల నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు.

# కల్వ సుజాతను సన్మానించిన రఘునాథపురం మహిళా ఆర్యవైశ్యులు..




సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి సంపత్) జనవరి 16 రాజపేట మండలం రఘునాథపురం మహిళా ఆర్యవైశ్యులు మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహిళా విభాగం కోశాధికారి టిపిసిసి అధికార ప్రతినిధి కల్వ సుజాతను ఘనంగా సన్మానించారు. యాదగిరిగుట్టలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఆలేరు నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సన్మాన కార్యక్రమానికి కల్వ సుజాత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునాథపురం మహిళా ఆర్యవైశ్యులు చేనేత శాలువా పూలదండ చీర తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండలం మహిళా అధ్యక్షురాలు బిజ్జాల రమ్య, బిజ్జాల భవాని రమేష్, ఉప్పల సంధ్యారాణి, బిజ్జాల లలిత, బెజ్జాల సంతోషి, ములుగు సోమలింగం, నంగునూరు కృష్ణమూర్తి తదితరులున్నారు. రాజపేట మండలం నుండి నియోజకవర్గస్థాయిలో అధిక సంఖ్యలో 70 మందికి పైగా ఆర్యవైశ్యులు పాల్గొనడం పట్ల నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు. రాజపేట మండలం రఘునాథపురం గ్రామం నుండి ఆర్యవైశ్య మహిళలందరూ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల సమావేశ నిర్వాహకులు ప్రభుత్వ బీర్ల ఐలయ్య కల్వ సుజాత లు సంతోషం వ్యక్తం చేశారు. ఐక్యతకు మారుపేరుగా ప్రశంసించారు.

# కోమటిరెడ్డి బ్రదర్స్ చేతుల మీదుగా ఎస్ టి యు టి ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ





చౌటుప్పల్. సి కే న్యూస్ :ఎస్ టి యు టి ఎస్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం డైరీ ఆవిష్కరణను రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కల్లూరి రమేష్, ఇండ్ల శ్రీనివాస్, సప్పిడి సుదర్శన్ రెడ్డి, గోశిక గణేష్, బకనగారి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# " పైసా వసూల్ " నేటి జర్నలిజం అడుగులు ఎటువైపు,







- "ఇంటిపేరు చెడగొడుతున్న కొంతమంది దొంగ..... పుత్రులు"
- "లిక్కర్, ఇసుక, దందాకు వారధి, మీడియాయేనా..? బినామీల పేర్లతో మీడియా చీకటి వ్యాపారాలు"
- "ఆయా ప్రాంతంలో జీవన ఉపాధిగా మారుతున్న జర్నలిజం"
- "కలంతో, గళంతో, అక్రమార్కులకు సలాం కొడుతూ గులాం అవుతున్న అనర్హులు"
- "మల్టీ ఐడి కార్డ్స్ తో మ్యాజిక్ చేస్తున్న కేటుగాళ్లు,, నిజాన్ని నిర్భయంగా రాయడానికి సాటిలైట్ ఛానల్సే పనికొస్తాయా.?"
- "అక్రమ వ్యాపారాలకు అడ్డు పడుతున్న, అధికారులను అష్టదిగ్బంధం చేసేందుకు వాడుతున్న ఆయుధం మీడియా మంత్రదండం"
- "గతాన్ని మరిచి, సత్యాన్ని విడిచి, స్థాయికి మించిన హెూదా సంపాదించడం మీడియాతోనే సాధ్యమా..?"

**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"**


వ్యాసకర్త భార్గవ్

అసలు జర్నలిజం అంటే ఏమిటి. జర్నలిజం పుట్టింది పుస్తకాల్లోన..? పుస్తకాలు రాసిన మేధావుల ఆలోచనలోనా.? ప్రపంచ వ్యాప్తంగా నాగరికతకు నోచుకోని గత కాలంలో పాలకులచే బాధింపబడుతూ, వేధింపబడుతూ, బానిసలుగా బతుకుతున్న అప్పటి విధి విధానంలో. ఆకలితో, పాలకుల అధికార అహంకారాన్ని, ఎదుర్కొనే ఘర్షణలో నిప్పు రవ్వలతో పుట్టిందే" జర్నలిజం, ఆనాటి నుంచి బడుగు బలహీన వర్గాలు. అగ్రకులాల చేత వేదనలకు గురవుతున్న వెదవిలో తోటి వారికి విముక్తి అందించడం కోసం, ఒకపక్క కత్తులచే, కొరడాలచే, బంధించి బాధిస్తున్న ప్రాణాలను సైతం లెక్కచేయకుండా. సమాజం కోసం ప్రశ్నిస్తూ వారి రక్తంతో భూతల్లి దాహం తీర్చి అమరులైన ప్రతి పౌరుడి ఆలోచన విధానాలు మరియు వారి ప్రాణత్యాగం జర్నలిజంతో సమానం అంటూ వీధులలో గలం గానమై దేశభక్తి ఉన్న వారినీ చైతన్య పరిచింది అంతేకాకుండా అహంకార పాలనలోనూ,అధికారం చేతిలోనూ అమరులైన పాత్రికేయుల, విషయమై ప్రస్తావించిన కవుల కవితలు మార్చనే నేటి ఈ నా సమాజం, నా భారతదేశానికి స్వసంత్రం వరించక ముందు స్వేచ్ఛ అనే వాక్యానికి అర్థం తెలియకుండా బ్రిటిష్ పరిపాలనలో బతికేసిన, నా బలగం. క్రీస్తుపూర్వం సమాజం కోసం ప్రశ్నిస్తూ పాలకుల ఖడ్గానికి బలి అవుతూ అమరులైన నా పూర్వీకుల ప్రాణ త్యాగాన్ని మరో మారు గుర్తు చేసుకుని ఎందరో మేధావులు దేశ నలుమూలల నుంచి. బ్రిటిష్ వారిపై స్వేచ్ఛ జీవితం సాధించేందుకు తిరుగుబాటుకు తిలకం దిద్ది కులమత బేధాలు లేకుండా, సమానంగా స్వయంపాలన కోసం పోరాడి, కుటుంబాన్ని వీడి, బ్రిటిష్ ప్రభుత్వాల తూటాలకు ఎదురెళ్లి స్వతంత్రం సాధిస్తే, ఆ వీరుల వీరత్వం చూసి, ప్రభుత్వం చే నిషేధింపబడ్డ ప్రజా వ్యతిరేక సంఘాలు వెలిసాయి. ఒకపక్క ప్రభుత్వం చే నిషేధింపబడ్డా సంఘాల తూటాల మోతలతో, మరోపక్క జరుగుతున్న సంఘటనలను గూర్చి వివరణ కోసం, విచారణ కోసం, ఉన్నది ఉన్నట్టుగా కళ్ళకు కట్టినట్టుగా. ప్రజల ముందుకి అక్షర రూపంలో ప్రవేశపెట్టేందుకు. పోరాడిన పాత్రికేయుల పరిస్థితి, ఇన్ ఫార్మర్ నేపంతో చెయ్యనీ తప్పుకి చట్టానికి చిక్కుబడుతూ ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడుతూ, నిజాన్ని నిర్భయంగా జనాలకి తెలియపరచిన వాడు ఆనాడు చేసింది ఏంటి..? అది కాదా.! జర్నలిజం" మరి ఈ నాడు మీడియా ముసుగులో, అమరుల బాటలో నడుస్తున్నాం అంటూ నా పాత్రికేయ కుటుంబం చేసే దానికి ఏ పేరు పెట్టాలి. పేరుకే జర్నలిజం, చేసేది దౌర్జన్యం. చట్టాలను చేతిలోకి తీసుకొని, కలం వెనుక అక్రమాలు కొనసాగిస్తూ, సహజీవనం కోసం పాటుపడుతున్న కుటుంబాలను మీడియా పేరు చెబుతూ చిరు వ్యాపారుల దగ్గర బెదిరిస్తూ

దోచుకుంటుంటే" సమాజం చూస్తూ ఊరుకుంటాదా.! సమాజం కోసం ప్రజల శ్రేయస్సు కోసమే"సంఘాలు ఉన్నాయని, మేము ప్రజల కోసమే పనిచేస్తున్నాయని, ప్రభుత్వం చే నిషేధింపబడిన సంఘాలు ఇప్పటికీ మారుమూల గిరిజన ప్రాంతాలలో పలుమార్లు ఖబర్దార్ అని ప్రముఖుల పేర్లతో బయలుపరిచిన కరపత్రాలను. పోలీసులు గుర్తించి, ప్రభుత్వం చే నిషేధింపబడ్డ సంఘాల హెచ్చరికగా, నిర్ధారించి కరపత్రాల గురించి మీడియా ముఖంగా ఎన్నోసార్లు పోలీసులు తస్మాత్ జాగ్రత్త అని ప్రజల శ్రేయస్సు కోసం ఫ్రెండ్లీ పోలీసుగా. ప్రజలకు కష్టమొస్తే ప్రభుత్వాలు ఉన్నాయంటూ ప్రజల్లో చేపట్టిన అవగాహన కార్యక్రమాలు నిజమా కాదా.! ప్రభుత్వాలు ఉన్న ప్రజా వ్యతిరేక సంఘాలు ఉన్న, మా తీరు మాదే అంటూ మా చేతిలో మీడియా ఉంది మాకేంటి అని. కొంతమంది పాత్రికేయ వ్యవస్థనే కించపరిచేలా వ్యవహరిస్తూ మూర?ంగా ప్రవర్తించే వారికి బుద్ధి చెప్పేది ఎవరు.? ప్రభుత్వాల "లేక" ప్రజల.?

# చంద్రబాబు క్వాష్ పిటిషన్ పై భిన్నాభిప్రాయాలు..
# సీజేఐకు నివేదించిన ద్విసభ్య ధర్మాసనం

- తీర్పులో భిన్నాభిప్రాయం వ్యక్తం చేసిన ద్విసభ్య ధర్మాసనం
- మాజీ ముఖ్యమంత్రికి 17 ఏ వర్తిస్తుందన్న జస్టిస్ అనిరుద్ధ బోస్
- వర్తించదన్న జస్టిస్ బేలా ఎం. త్రివేది
- విస్తృత ధర్మాసనానికి అప్పగించాలంటూ సీజేఐకు విజ్ఞప్తి



స్కిల్ కేసులో తన అరెస్టు అక్రమమంటూ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ ను సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనానికి రిఫర్ చేసింది. ఈ పిటిషన్ పై వాదనలు విన్న ద్విసభ్య ధర్మాసనంలోని జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం. త్రివేది భిన్నాభిప్రాయాలు వెల్లడించారు. న్యాయమూర్తులు ఇద్దరూ వేర్వేరుగా తీర్పు వెలువరించారు. ముందుగా తీర్పు వెల్లడించిన జస్టిస్ బోస్.. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు 17 ఏ వర్తిస్తుందని స్పష్టం చేశారు. అయితే, జస్టిస్ బేలా ఎం. త్రివేది మాత్రం ఈ కేసులో చంద్రబాబుకు 17 ఏ వర్తించదని పేర్కొన్నారు. భిన్నాభిప్రాయాలు వ్యక్తమైన నేపథ్యంలో విస్తృత ధర్మాసనానికి రిఫర్ చేయాలంటూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ కు ద్విసభ్య ధర్మాసనం విజ్ఞప్తి చేసింది.

చంద్రబాబు హయాంలో ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం ప్రారంభించిన స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును సెప్టెంబర్ 9న అధికారులు అరెస్టు చేశారు. మెడికల్ గ్రౌండ్స్ పై మధ్యంతర బెయిల్ తో బయటకు వచ్చిన చంద్రబాబు.. తర్వాత రెగ్యులర్ బెయిల్ పొందారు. అయితే, తన అరెస్టు సందర్భంగా సీఐడీ అధికారులు నిబంధనలు పాటించలేదని, గవర్నర్ అనుమతి తీసుకోలేదని చంద్రబాబు ఆరోపించారు. విపక్ష నేతగా తనకు ఐపీసీ సెక్షన్ 17 ఏ కింద ప్రొటెక్షన్ ఉంటుందని పేర్కొన్నారు. దీనిపై ఆయన హైకోర్టును ఆశ్రయించగా.. చంద్రబాబు వాదనలను హైకోర్టు తిరస్కరించింది. దీంతో చంద్రబాబు తరఫున ఆయన లాయర్లు సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బాలా ఎం త్రివేది వాదనలు విన్నారు. చంద్రబాబుకు సెక్షన్ 17 ఏ వర్తించదంటూ ఏపీ సీఐడీ వాదించింది. ఇరువైపులా వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం గతేడాది అక్టోబరు 20న తీర్పు రిజర్వ్ చేసింది.

## చంచల్ గూడ మహిళా జైలును పవన్ కల్యాణ్ సందర్శించినప్పటి పాత ఫొటోను పంచుకున్న జనసేన

జనసేనాని పవన్ కల్యాణ్ ఎంతో సామాజిక స్పృహ ఉన్న వ్యక్తి అని తెలిసిందే. ఒక సామాజిక బాధ్యతగా భావించే ఆయన జనసేన పార్టీని స్థాపించారు. ఈ విషయాన్ని పలు సందర్భాల్లో ఆయనే చెప్పారు. కాగా, జనసేన పార్టీ ఇవాళ సోషల్ మీడియాలో ఒక ఆసక్తికర ఫొటో పంచుకుంది. పాతికేళ్ల కిందట పవన్ కల్యాణ్ చంచల్ గూడ జైలును సందర్శించినప్పటి ఫొటో అది. "ఐపీఎస్ అధికారి ఎంవీ కృష్ణారావు జైళ్ల శాఖ డీజీగా ఉన్న సమయంలో 1999లో పవన్ కల్యాణ్ చంచల్ గూడలోని మహిళా జైలును సందర్శించారు. అందులోని మహిళా ఖైదీల స్థితిగతులను పవన్ కల్యాణ్ గారు స్వయంగా తెలుసుకున్న సందర్భం ఇది. ఈ ఫొటోలో పవన్ కల్యాణ్ తో పాటు అప్పటి డీఐజీ నరసింహారెడ్డి, మహిళా జైలు సూపరింటిండెంట్ లక్ష్మి ఉన్నారు. పవన్ కల్యాణ్ గారు జనసేన పార్టీ పెట్టక ముందు నుంచి కూడా సమాజం పట్ల బాధ్యతతోనే వ్యవహరించారు" అంటూ జనసేన పార్టీ ట్వీట్ చేసింది.

## చొక్కా మడతపెట్టిన మస్క్ రోబో..

హ్యూమనాయిడ్ రోబోల తయారీ రంగంలో టెస్లా దూసుకుపోతోందని ఆ కంపెనీ అధినేత ఎలాన్ మస్క్ వెల్లడించారు. టెస్లా తయారుచేసిన కొత్తతరం హ్యూమనాయిడ్ రోబో 'ఆప్టిమస్' వీడియోను ఆయన ట్విట్టర్ లో షేర్ చేశారు. ఇందులో ఆప్టిమస్ రోబో ఓ చొక్కాను మడతపెడుతున్న దృశ్యం చూడొచ్చు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆప్టిమస్ రోబో ఈ పనిని పూర్తిగా తనకుతానుగా చేయగలిగే సామర్థ్యాన్ని పొందలేదని చెప్పారు. అయితే, త్వరలోనే స్వతంత్రంగా పనులు చేయగలిగే రోబోను తయారుచేయగలమని మస్క్ ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఆప్టిమస్ ఫోల్డ్స్ ఏ షర్ట్' పేరుతో మస్క్ ఈ వీడియోను షేర్ చేశారు. ఇలాంటి పనులు తనకుతానుగా చేసే రోబో త్వరలోనే మానవాళికి అందుబాటులోకి వస్తుందని చెప్పారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అయితే, దీనిపై నెటిజన్లు మిశ్రమంగా స్పందిస్తున్నారు. రోబో కదలికలు అచ్చంగా మనుషుల్లానే ఉన్నాయని ఓ యూజర్ కామెంట్ చేయగా.. చాలా నెమ్మదిగా పనిచేస్తోందని ఆ రోబోను పక్కకు నెట్టి సదరు చొక్కాను మా అమ్మే మడతపెట్టేసిందని మరో యూజర్ కామెంట్ చేశాడు. కాగా, దాదాపు నెల రోజుల క్రితం కూడా మస్క్ ఇలాంటి వీడియోను షేర్ చేశారు. ఆప్టిమస్ రోబో సామర్థ్యాలను తెలిపే ఈ వీడియోలో.. రోబో నడవడం, డ్యాన్స్ చేయడం, కోడి గుడ్డును ఉడికించడం వంటి పనులను చేయడం కనిపించింది.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## నెహ్రూ భావదీప్తి,'అయోధ్య' ప్రశ్నలు

'బాబ్రీ మసీద్‌ను కూల్చి వేసింది శివసైనికులు. 17 నిమిషాల వ్యవధిలో ఆ పనిని పూర్తి చేశారు. అక్కడే ఉన్న భారతీయ జనతా పార్టీ వారు తమ కర్తవ్యాన్ని దాదాపుగా విడిచిపెట్టారు. పైగా ఆ కర్మభూమికి దూరంగా వెళ్లిపోవడమూ జరిగింది. శివసైనికులు మాత్రమే ధైర్యంగా నిలబడి, తెగువతో వ్యవహరించి లక్ష్యాన్ని సాధించారు. అవును, అయోధ్యలో రామమందిరం మా సృష్టి ...' శివసేన ఎంపీ, అధికార ప్రతినిధి సంజయ్ రౌత్ ఇటీవల ఒక పత్రికా గోష్ఠిలో ఉద్ఘాటించారు. డిసెంబర్ 1992, జనవరి 2024 సంవత్సరాల మధ్య భారత రాజకీయాలు ఎంతదూరం ప్రయాణించాయో రౌత్ వ్యాఖ్యలు చెప్పకనే చెప్పాయి.ఆనాడు అంటే 1992లో బీజేపీ, శివసేనలు కుశ లవులుగా ఉండేవి కదా. నేడు ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన మహారాష్ట్రలో 'మహా వికాస్ అఘాడి' సంకీర్ణంలో ఒక భాగస్వామిగా ఉన్నది. కాంగ్రెస్ సైతం ఆ కూటమి లోనే ఉన్నది. అయోధ్య వివాదంపై శివసేన నాటి నుంచీ నేటి వరకూ ఒకే దృఢ వైఖరితో వ్యవహరిస్తూ వస్తోంది. సందేహం లేదు. 1992లో శివసేన సర్వాధినేత బాల్ ఠాక్రే సగర్వంగా ఇలా చెప్పుకున్నారు: 'మా కుర్రాళ్లే అయోధ్యలో ఆ పనిని పూర్తి చేశారు.' మరి లౌకికవాదమే తమ విధానమని చెప్పుకునే రాజకీయ పక్షాలు ఎలా వ్యవహరించాయి? నైతిక సందిగ్ధతకు గురయ్యాయి. అనైతికంగా రాజీ పడ్డాయి. జాతీయవాదానికి మతపరమైన భాష్యాలకు లొంగిపోయాయి. ఇది రాజీ పడడం కాక మరేమిటి? లౌకికవాద పార్టీల ఇటువంటి నికృష్ట ప్రవర్తన కారణంగానే రాజకీయ హిందూత్వ తిరుగులేని రీతిలో ప్రజల మనసులలోకి, హృదయాలలోకి పురోగమించింది. ఇదెంత విడ్డూరమో అంతకంటే అధికంగా అసంగతం. ఆ అయోధ్య వ్యవహారం మూడు దశాబ్దాల అనంతరం కూడా దేశ రాజకీయాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తోంది. ఇది సార్వత్రక ఎన్నికల సంవత్సరం. మరి కొద్ది రోజుల్లో అయోధ్యలో అద్వితీయంగా నిర్మించిన రామమందిరానికి ప్రాణప్రతిష్ఠ జరగనున్నది. ఈ మహద్ఘటనను ఆధారంగా చేసుకుని ఎన్నికలలో చరిత్రాత్మక విజయం సాధించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృత నిశ్చయంతో వ్యవహరిస్తున్నారు. ఆయన ప్రస్తుత రాజకీయమంతా అదే లక్ష్యంతో సాగుతున్నది. మరి ప్రతిపక్షాలు, ముఖ్యంగా కాంగ్రెస్ తన వైఖరి ఏమిటో సుస్పష్టంగా ఎందుకు వ్యక్తం చేయలేకపోతోంది? మన దేశంలో అపూర్వ టెలి కమ్యూనికేషన్స్ విప్లవానికి ప్రధాన కారకుడు, కాంగ్రెస్ పార్టీ అంతర్జాతీయ విభాగానికి అధిపతి అయిన శామ్ పిట్రోడా ఇటీవల ఒక ప్రాసంగిక ప్రశ్న వేశారు: 'ఇప్పుడు మన ప్రజలకు అత్యవసరమయింది రామ మందిరమా? లేక నిరుద్యోగిత, ద్రవ్యోల్బణ సమస్యల పరిష్కారమా?'. చాలా ఉపయుక్తమైన ప్రశ్న, సందేహం లేదు. అయితే కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం వెన్వెంటనే ఈ వ్యాఖ్యలకు తనకు తానుగా దూరం జరిగింది. ఆ వ్యాఖ్యలు శ్యామ్ పిట్రోడా వ్యక్తిగత అభిప్రాయాలే కాని, పార్టీ దృక్పథాన్ని ప్రతిబింబించేవి కావని' ఏఐసిసి ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. రామ మందిరం ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా అందుతున్న ఆహ్వానాలను ఆమోదించే విషయంలో కూడా కాంగ్రెస్ నాయకత్వం ఊగిసలాట వైఖరినే ప్రదర్శిస్తోంది. రెండు అవాంఛనీయ ప్రత్యామ్నాయాల మధ్య చిక్కుకుంది. నవ భారత నిర్మాత జవహర్ లాల్ నెహ్రూ నిర్దేశించిన లౌకికవాద పథంలో దశాబ్దాల పాటు ముమ్మందుకు సుస్థిరంగా ప్రస్థానించిన కాంగ్రెస్‌లో ఇప్పుడు రామ మందిరం ప్రారంభోత్సవానికి అందిన ఆహ్వానాలపై ఎందుకు అయోమయంలో కొట్టుమిట్టాడుతోంది? అంగీకరిస్తే లౌకికవాద నిబద్ధత ఏమయ్యేట్టు? తిరస్కరిస్తే 'హిందూ వ్యతిరేక పార్టీ'గా కాంగ్రెస్‌పై ధ్వజమెత్తేందుకు ప్రత్యర్థిపక్షాలు ఒక క్షణమూ సంకోచించవు. ప్రజాభిప్రాయాన్ని హిందూత్వ శక్తులు ఎంతగా ప్రభావితం చేస్తున్నాయో కాంగ్రెస్ సందిగ్ధ పరిస్థితి స్పష్టం చేస్తోంది. మత ప్రమేయ రాజకీయాలు, ముఖ్యంగా హిందూత్వ శక్తుల సవాళ్లను కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా ఎదుర్కొంటూ వస్తోంది. అయితే ఆ రాజకీయ ప్రతిస్పందనలలో ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన, అదీ హింసాత్మకంగా వస్తుందేమోనన్న భయం కాంగ్రెస్ ప్రతిస్పందనలను సదా ఆవరించి ఉండటం ఒక కొట్టివేయలేని వాస్తవం. 1980 వ దశకం రాజకీయ పరిణామాలను ఒకసారి అవలోకించండి. ఇందిర, రాజీవ్ లిరువురూ అటు లౌకికవాద, ఇటు మతవాద శక్తులు రెండింటితోనూ సరిసమానంగా వ్యవహరించడానికే ప్రయత్నించారన్న విషయం స్పష్టమవుతుంది. ఆ ఇరువురి సారథ్యంలోని ప్రభుత్వాల విధానాలనూ ఆ వైఖరే ప్రభావితం చేసింది. బాబ్రీ మసీద్ ద్వారాలను తెరువడం, ఆ వివాదాస్పద స్థలం వద్ద శిలాన్యాస్‌కు అనుమతించడం హిందూ బృందాలను బుజ్జగించడానికి కాగా, షాబానో కేసులో సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టడం, 'శాటానిక్ వర్సెస్'పై నిషేధం విధించడం ముస్లిం మత ఛాందసవాదులను సంతృప్తపరచడానికే అనడంలో సందేహం లేదు. ఓటు బ్యాంకులను దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఇటువంటి రాజకీయ నిర్ణయాలు బహుళ మతాలకు ఆలవాలంగా ఉన్న భారతీయ సమాజంలో నిజమైన లౌకికవాద ప్రభావాలను బలహీనపరిచాయి. అ?సలు లౌకికవాదం పట్ల ప్రజల్లో తిరస్కారభావాన్ని పెంపొందించడానికే ఆ రాజకీయ సంకోచాలు ఎంతైనా తోడ్పడ్డాయి. 1992 డిసెంబర్‌లో దేశం నలుమూలల నుంచీ లక్షలాది కరసేవకులు అయోధ్యకు తరలి వచ్చినప్పుడు ప్రధానమంత్రి పీవీ నరసింహారావు ప్రభుత్వం వ్యవహరించిన తీరునూ అటువంటి భయమే ప్రభావితం చేసిందనడంలో సందేహం లేదు. అయోధ్యలోని వివాదాస్పద కట్టడాన్ని పరిరక్షించడం నరసింహారావు ప్రభుత్వ విధ్యుక్త ధర్మం. అయినా కరసేవకుల వెల్లువను ప్రభుత్వం ఉపేక్షించింది. ఫలితంగానే బాబ్రీ మసీద్‌ను ప్రభుత్వం రక్షించలేక పోయింది. దరిమిలా చెలరేగిన మత ఘర్షణల్లో వందలాది అమాయకుల ఊచకోతలు సంభవించాయి. ప్రభుత్వం దృఢసంకల్పంతో వ్యవహరిస్తే అలా జరిగేదేనా? ఇక ఇటీవలి సంవత్సరాలలో కాంగ్రెస్ నాయకులు నుదుట బొట్టు పెట్టుకుని మరీ తాము నిష్ఠాగరిష్ఠులమైన హిందువులమని చాటుకుంటున్నారు. ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ప్రతీచోటా రాహుల్ గాంధీ విధిగా దేవాలయాలను సందర్శిస్తున్నారు. ఆలయాలలో పూజలు నిర్వహిస్తున్నారు. తాను శివభక్తుడినని, జంధ్యం ధరించిన హిందువునని రాహుల్ అనేక విధాలుగా చెప్పుకుంటున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఒక కచ్చితమైన నిబద్ధతతో లౌకికవాద విధానాలను అమలుపరచకపోవడం వల్లే ఇప్పుడు ఆ పార్టీ ఆ భావజాలం విషయంలో తీవ్ర ప్రతికూలతను ఎదుర్కొంటోంది. ప్రత్యర్థి పక్షానిదే అన్ని విధాల పైచేయిగా ఉన్నది. కనుకనే కాంగ్రెస్ ముస్లిం అనుకూల పార్టీ అని ప్రజలు విశ్వసించేలా చేయడంలో బీజేపీ సఫలమయిందని ఐదేళ్ల క్రితమే పార్టీ అధినేత్రి సోనియా గాంధీ అంగీకరించక తప్పలేదు. హిందీ రాష్ట్రాలకు చెందిన 'లౌకికవాద' మండల్ యోధులు రాజ్యాంగ విలువలకు చిత్తశుద్ధితో కట్టుబడి లేకపోవడం వల్లే వారిని 'ముస్లిం అనుకూలురు'గా హిందూత్వ వాదులు చిత్రించగలుగుతున్నారు. ఈ విషయమై తమపై వస్తున్న ఆరోపణలకు 'మండల్' యోధులు సరైన సమాధానమివ్వలేకపోతున్నారు.

నిజమైన లౌకిక వ్యవస్థ అన్ని మతాల వారినీ సమభావంతో చూస్తుంది. ఎటువంటి మతపరమైన వివక్ష లేకుండా ప్రతీ ఒక్కరికీ న్యాయాన్ని సమకూరుస్తుంది. బాబ్రీ మసీద్ కూల్చివేత, సుప్రీంకోర్టు మాటల్లో 'నేరపూరిత చర్య'. ఆ దురాగతానికి కారకులయిన వారిపై, 1993 ముంబై పేలుళ్ల కేసులో నిందితులపై జరిగిన విధంగా శీఘ్రగతిన విచారణ ఎందుకు జరపలేదు? ఇది ప్రశ్నించవలసిన విషయం. యదార్థ లౌకికవాద సమాజం బహుళత్వవాదానికి నిబద్ధమై ఉండాలి. అని మతాల వారిని సమభావంతో ఆదరించాలి. సహన భావంతో వ్యవహరించాలి. ఓటు బ్యాంకులకు ప్రాధాన్యమిచ్చే మెజారిటీవాద రాజకీయాలను త్యజించాలి. పాలనా విధానాలు, పద్ధతులపై మత ప్రభావం ఉండకూడదు. ఏ ఒక్క మత పరమైన అస్తిత్వానికి అధిక ప్రాధాన్యమివ్వకూడదు. మత పరమైన గుర్తింపు రాజకీయాలు చేసే నేతలను నిర్ద్వంద్వంగా తిరస్కరించాలి.

లౌకికవాదం గురించిన తన దార్శనికతను జవహర్ లాల్ నెహ్రూ 1960లో ఇలా స్పష్టీకరించారు: 'భారత్‌లో మత ప్రమేయం లేని ఒక రాజ్య (సెక్యులర్ స్టేట్) వ్యవస్థను పరిపూర్ణంగా, పటిష్ఠంగా నిర్మించుకోవడం గురించి మనం తర్జన భర్జన పడుతున్నాం. 'సెక్యులర్ ' అనే ఆంగ్ల పదానికి హిందీ భాషలో సరైన, కచ్చితమైన మాటను కనుగొనడం కూడా బహుశా, అంత సులువైన విషయం కాదు. లౌకికవాదం అంటే మతానికి పూర్తిగా వ్యతిరేకమైనదిగా కొంతమంది భావిస్తున్నారు. ఆ భావన ఎంతమాత్రం సమంజసమైనది కాదు. అన్ని మతాలను సమానంగా గౌరవించి, ఆదరించి, ఎటువంటి మినహాయింపు లేకుండా వాటన్నిటికీ సమస్థాయి అవకాశాలు కల్పించడమే లౌకికవాదం. అదే దాని గుణశీలత, అదే దాని సార్థకత'. ఈ సమున్నత ఆదర్శానికి, మన గణతంత్ర రాజ్య ప్రాథమిక సూత్రానికి తాము మనసా వాచా కర్మణా కట్టుబడి ఉన్నామని, ప్రజా జీవితంలో ఆ స్ఫూర్తి సంపూర్ణంగా విలసిల్లేందుకు నిబద్ధమై ఉన్నామని ఏ రాజకీయ పార్టీ అయినా నిశ్చితంగా చెప్పగలదా? అటువంటి నైతిక సమున్నతితో వ్యవహరించే రాజకీయపక్షాలు ఒకటికి మించి ఉన్నప్పుడు మాత్రమే మన ప్రజాస్వామిక, గణతంత్ర రాజ్య భవిష్యత్తుకు భరోసా సమకూరుతుంది.

# స్కూల్ పిల్లలకు లంచ్ లో ఈ పదార్థాలు పెట్టొద్దట..

### ఇన్ స్టంట్ నూడుల్స్ తో అనారోగ్య సమస్యలు
### స్వీట్లు, ఫ్రై చేసిన పదార్థాలను దూరం పెట్టాల్సిందే
### తాజా పండ్లు, కూరగాయలకు లంచ్ బాక్సులో చోటివ్వాలి
### పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సిద్ధం చేయాలంటున్న నిపుణులు



వేసవి సెలవులు ముగిశాయి.. స్కూళ్లు తెరుచుకుని పదిహేను రోజులు కావొస్తున్నా ఇప్పుడిప్పుడే క్లాస్ రూంలు నిండుగా కనిపిస్తున్నాయి. భుజాన బ్యాగు, చేతిలో లంచ్ బాస్కెట్లతో పిల్లలు స్కూళ్లకు వెళుతున్నారు. మరి ఆ లంచ్ బాక్సుల్లో ఏం పెడుతున్నారు.. పిల్లలకు ఇష్టమనో లేక వంటింట్లో హడావుడి వల్లో ఫాస్ట్ ఫుడ్ పెడితే మాత్రం పిల్లలను చేజేతులా అనారోగ్యాల పాలు చేస్తున్నట్లేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నూడుల్స్, స్వీట్లు, ఫ్రై చేసిన పదార్థాలు, రాత్రిపూట మిగిలిన ఆహారం వేడి చేసి పెట్టడం లాంటివి మీ పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని అంటున్నారు.

ఇన్ స్టంట్ నూడుల్స్ ను ఇష్టపడని పిల్లలు ఉండరనడంలో అతిశయోక్తి లేదు.. అయితే, మార్కెట్లో అందుబాటులో ఉన్న ఇన్ స్టంట్ నూడిల్స్ లో చాలావరకు కాలరీస్, ఫైబర్, సోడియం సహా పలు రకాల మైక్రోన్యూట్రియెంట్లు తక్కువ మోతాదులో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. పైగా తరచూ నూడుల్స్ తినడం వల్ల గుండె, కిడ్నీలకు సంబంధించిన అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందంటున్నారు. ఇక నూనెలో బాగా ఫ్రై చేసిన ఆహార పదార్థాలు.. ఫ్రెంచ్ ఫ్రైస్, పొటాటో చిప్స్, ఫ్రైడ్ చికెన్ నగ్గెట్స్ వంటివి పొట్టలోని పేగుల పనితీరుపై చెడు ప్రభావం చూపుతాయట. వీటితో పిల్లలు లావయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని, వారికి అవసరమైన న్యూట్రిషన్ ఫుడ్ తో లంచ్ బాక్స్ సిద్ధం చేయాలని సూచిస్తున్నారు. పిల్లలు కోరుకునే రుచితో పాటు ఆరోగ్యకరమైన ఆహారం సమపాళ్లలో ఉండేలా చూసుకోవాలని అంటున్నారు. తాజా కూరగాయలు, పండ్లు, ప్రొటీన్లతో నిండిన శాండ్ విచ్, పాన్ కేకులు, ఇడ్లీలకు లంచ్ బాక్సుల్లో చోటివ్వాలని సలహా ఇస్తున్నారు.

# మీ పిల్లలు ఊరికే కోపగించుకుంటున్నారా.. అయితే బీపీ కావచ్చు.. చెక్ చేయండి

ప్రపంచంలో అధిక రక్తపోటు సమస్య రోజురోజుకూ పెరిగిపోతోంది. ఇది ఇప్పుడు చిన్నారులకూ వ్యాప్తిస్తుండడం మరింత ఆందోళన కలిగిస్తోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 3% నుంచి 6% మంది పిల్లలు కౌమారదశలో అధిక రక్తపోటు వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. మారుతున్న జీవనశైలి దీనికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. అంతే కాకుండా స్థూలకాయం కారణంగా పిల్లలు, యుక్తవయస్కుల్లో చాలా సందర్భాలలో అధిక రక్తపోటు సమస్య కనిపిస్తోంది. 12 నుంచి 16 ఏళ్లలోపు పిల్లల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. అసాధారణ హృదయ స్పందన, తలనొప్పి, శ్వాస తీసుకోవడంలో సమస్యలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఒత్తిడితో కూడిన వాతావరణం, ఆహారంలో సమతుల్యత లోపించడం కూడా కారణమని, కాబట్టి క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడపాలని అంటున్నారు.



**కారణాలు**

జీవనశైలిలో మార్పులు
ఊబకాయం, అధిక శరీర ద్రవ్యరాశి సూచిక లేదా %దీవీ×
ఒత్తిడితో కూడిన వాతావరణం, ఆహారంలో సమతుల్యత లేకపోవడం
పిజ్జా, బర్గర్లు, కూల్ డ్రింక్స్ (శీతల పానీయాలు) అధిక రక్తపోటును కలిగిస్తాయి
మొబైల్ వినియోగం టీనేజర్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది
కొందరిలో ఒత్తిడి వల్ల తాత్కాలికంగా వస్తుంది
కొన్ని అధిక రక్తపోటు అనేది బ్రెయిన్ స్ట్రోక్‌కి కూడా దారి తీస్తుందని వైద్యులు చెబుతున్నారు.

అధిక రక్తపోటును నివారించే మార్గాలు
ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడం
మెదడుకు అవసరమైన విశ్రాంతి ఇవ్వడం
అప్రమత్తంగా ఉండటం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం
ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం
పిల్లలు యుక్తవయసులో తల్లిదండ్రుల పర్యవేక్షణలో ఉండడం
అసాధారణ హృదయ స్పందన రేటు, తలనొప్పి, శ్వాస సమస్యల కోసం వైద్యుడిని సంప్రదించాలి.
సమయానికి తినడం
ఆహారంలో కూరగాయలు చేర్చుకోవడం
ఎక్కువ ఉప్పును నివారించడం

# ఈ ఐదు శరీర భాగాల్లో వాపు కనిపిస్తే దేనికి సంకేతమో తెలుసా...!

### అప్పుడప్పుడు శరీర భాగాల్లో వాపు
### తొడలు, పిక్కలు, మడమలు, చేతివేళ్లు, పొట్ట భాగాల్లో వాపు కనిపిస్తే డేంజర్
### లివర్ సిర్రోసిస్ కు సంకేతాలంటున్న వైద్య నిపుణులు
### ఏమాత్రం అజాగ్రత్తగా ఉండరాదని వెల్లడి

మానవ దేహం అనేక సంక్లిష్ట వ్యవస్థల సమాహారం. ఈ వ్యవస్థలో ఎక్కడ అనారోగ్యం తలెత్తినా, అది ఇతర భాగాలపై ప్రభావం చూపుతుంది. మన శరీర భాగాల్లో అప్పుడప్పుడు వాపు కనిపించడం తెలిసిందే. అయితే, ప్రత్యేకించి మన దేహంలోని 5 భాగాల్లో వాపు కనిపిస్తే జాగ్రత్తగా ఉండాల్సిందేనని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. తొడలు, పిక్కలు, మడమలు, చేతి వేళ్లు, పొట్ట భాగాల్లో వాపు కనిపిస్తే దాన్ని తేలిగ్గా తీసుకోరాదు. ఆ వాపులు కాలేయం తీవ్ర అనారోగ్యం బారిన పడిందనడానికి సంకేతాలుగా భావించాల్సి ఉంటుంది. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడేవారిలో ఈ వాపులు కనిపిస్తాయి. శరీరంలో అత్యంత కీలక అవయవం కాలేయం. ఇది మానవ దేహంలో 500కి పైగా జీవ క్రియలకు తోడ్పాటు అందిస్తుందంటే నమ్మలేం... కానీ ఇది నిజం. తిన్న ఆహారాన్ని జీర్ణం చేయడం, వ్యాధులతో పోరాటం, రక్తం నుంచి విషపూరిత మలినాలను తొలగించడం వంటి అత్యంత కీలక చర్యలను కాలేయం నిర్వర్తిస్తుంది. అలాంటి కాలేయానికి ఏదైనా హాని జరిగితే దాని ఫలితాలు తీవ్రంగా ఉంటాయి. సరైన ఆహారపు అలవాట్లు లేనివారిలో, చెడు తిండ్లు తినేవారిలో, శరీరానికి తగినంత వ్యాయామం లేనప్పుడు, అధిక బరువుతో బాధపడేవారిలో కాలేయం చుట్టూ కొవ్వు పేరుకుపోతుంది. ఈ పరిస్థితిని ఫ్యాటీ లివర్ గా పరిగణిస్తారు. ఫ్యాటీ లివర్ కారణంగా... కాలేయం పనితీరు మందగించి శరీర జీవక్రియలు అస్తవ్యస్తం అవుతాయి. సిర్రోసిస్ అనేది ఫ్యాటీ లివర్ లో చివరి దశ. ఇది ప్రాణాంతకమైనది. కాలేయం సిరోసిస్ దశకు చేరుకున్నప్పుడు శరీరంలో ఐదు భాగాల్లో వాపు కనిపిస్తుంది. కాలేయం సరిగా పనిచేయనప్పుడు, పరిమాణంలో మరింత పెరిగినప్పుడు నరాలపై ఒత్తిడి పడుతుంది. కాలేయంలో రక్త సరఫరాకు అవాంతరాలు ఏర్పడతాయి. దాంతో కిడ్నీలకు రక్త సరఫరా తగ్గడం, కిడ్నీలు రక్తంలో పేరుకుపోయిన అధికమోతాదులో ఉన్న లవణాలను తొలగించలేకపోవడం జరుగుతుంది. ఈ కారణంగానే తొడలు, పిక్కలు, మడమలు, పొట్ట, చేతి వేళ్లలో వాపు ఏర్పడుతుంది. చాలామంది పొట్ట ఉబ్బినప్పుడు గ్యాస్ సమస్య అనుకుంటారు. సుదీర్ఘకాలం పాటు పొట్ట ఉబ్బుగా ఉంటే లివర్ సిరోసిస్ కోణంలోనూ దీన్ని పరిశీలించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. లివర్ సిర్రోసిస్ కు సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే అది క్యాన్సర్ గానూ, లివర్ ఫెయిల్యూర్ గానూ పరిణమించి ప్రాణాలు పోయేందుకు దారితీస్తుంది. అందుకే, ఈ ఐదు శరీర అవయవాల్లో వాపు కనిపిస్తే వెంటనే వైద్యుడ్ని సంప్రదించి, తగిన పరీక్షలు చేయించుకోవాలి.

# సైంధవ్.. ఆ సీన్స్ మామూలుగా ఉండవట



**హైదరాబాద్ పెన్ పవర్:** హిట్, హిట్ 2 వంటి సినిమాలతో డైరెక్టర్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్న శైలేష్ కొలను విక్టరీ వెంకటేష్ తో 'సైంధవ్' అనే సినిమాని తెరకెక్కించిన విషయం తెలిసిందే. హై వోల్టేజ్ యాక్షన్ అండ్ ఎమోషనల్ డ్రామాగా ఈ సినిమా రూపొందింది. ఈ సినిమాతోనే వెంకటేష్ పాన్ ఇండియా మార్కెట్లోకి అడుగుపెడుతున్నారు. వెంకీ మామ కెరియర్ లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన 75వ సినిమా కూడా ఇదే కావడం విశేషం. దీంతో సినిమాపై ముందు నుంచే మంచి అంచనాలు ఉండగా రీసెంట్ గా రిలీజ్ అయిన ట్రైలర్ అంచనాలను తారస్థాయికి చేర్చింది. ట్రైలర్ అంతా ఫుల్ యాక్షన్ మోడ్ లో సాగడంతో ఫ్యాన్స్ తో పాటు ఆడియన్స్ ని ఎంతగానో ఆకట్టుకుంది. ఇప్పటికే ఈ సినిమా అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకొని విడుదలకు ముస్తాబవుతోంది. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమాకు సంబంధించి ప్రమోషన్స్ జోరుగా జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా మూవీ టీం ఓ స్పెషల్ ఇంటర్వ్యూ ప్లాన్ చేసింది ఈ ఇంటర్వ్యూలో సైంధవ్ క్లైమాక్స్ గురించి డైరెక్టర్ శైలేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు." జెనరల్ గా ఒక సీక్వెన్స్ నుంచి సినిమా పుడుతుంది. అలాగే నేను కూడా సైంధవ్ సినిమాని స్టార్ట్ చేసిందే ఆ క్లైమాక్స్ సీన్ నుంచి. అక్కడ నుంచే ఈ సినిమా పుట్టింది. ఈ సినిమా క్లైమాక్స్ ని ఆడియన్స్ ఎంతో ఎంజాయ్ చేస్తారు. అంతేకాదు సినిమాలో క్లైమాక్స్ పోర్షన్ గూస్ బంప్స్ తెప్పిస్తుంది" అని చెప్పాడు. డైరెక్టర్ చెప్పిన దాని ప్రకారం చివరి అరగంట సినిమా చాలా అద్భుతంగా ఉండబోతున్నట్టు తెలుస్తోంది. మరోవైపు సినిమాలో పెద్ద తారాగడమే ఉంది. వెంకటేష్ తో పాటు జెర్సీ మూవీ ఫేమ్ శ్రద్ధ శ్రీనాథ్, ఆంద్రియా జెర్మియా, తమిళ హీరో ఆర్య, నవాజుద్దీన్ సిద్ధిక్, జయప్రకాష్, ముఖేష్ రుషి.. లాంటి నటీ, నటులు ఈ సినిమాలో నటిస్తున్నారు. బాలీవుడ్ విలక్షణ నటుడు నవాజుద్దీన్ సిద్ధిక్ ఈ సినిమాతోనే టాలీవుడ్ కి ఎంట్రీ ఇస్తున్నాడు. సినిమాలో ఆయన విలన్ రోల్ చేశారు. వెంకటేష్ కెరియర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో రూపొందిన ఈ సినిమాని నిహారిక ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై వెంకట్ బోయినపల్లి నిర్మించారు. ఎస్. మణికందన్ సినిమాటోగ్రఫీ అందించిన ఈ సినిమాకి సంతోష్ నారాయణన్ సంగీతం సమకూర్చారు. జనవరి 13 తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సినిమా రిలీజ్ కానుంది.


## కేతికా శర్మ యొక్క మనోహ రమైన ఫోటోషూట్



## నోరా ఫతేహి అప్రయత్నమైన అందం మరియు దయ



# ఆ 20 మంది హీరోయిన్లలో కింగ్‌పై క్రష్ ఎవరికి?



టాలీవుడ్‌లో ఎప్పటికీ స్టైలిష్ రొమాంటిక్ హీరో ఎవరు? అంటే నాగార్జున గుర్తుకు వస్తారు. ఇప్పుడు మరోసారి నా సామిరంగా ప్రచార వేదికపై ఇది నిరూపణ అయింది. మొత్తం 20 మంది హీరోయిన్లు కింగ్ నాగార్జున గురించి, ఆయన స్టైల్ రొమాంటిక్ యాటిట్యూడ్ గురించి 'నా సామి రంగా' ప్రీరిలీజ్ వేదికలో ఏవీ(యాంకర్ విజువల్)లో మాట్లాడారు. అయితే ఇంతమంది హీరోయిన్లలో నాగార్జున అంటే ఫస్ట్ క్రష్ అంటూ ఎగ్జయిట్ చేసిన కథానాయిక ఎవరు? అంటే వివరాల్లోకి వెళ్లాలి. కింగ్ నాగార్జున నటించిన నా సామి రంగ జనవరి 14న గ్రాండ్ రిలీజ్ కి రెడీ అవుతోంది. నిన్న విడుదలైన థియేట్రికల్ ట్రైలర్ కు ప్రేక్షకుల నుండి సాలిడ్ రెస్పాన్స్ వస్తోంది. ఈ గ్రామీణ యాక్షన్ డ్రామాకి విజయ్ బిన్ని దర్శకత్వం వహించారు. నాగార్జున నటించిన ఈ చిత్రం డిజిటల్, శాటిలైట్ హక్కులను డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ - స్టార్ మా కైవసం చేసుకున్నట్లు తాజా సమాచారం. నేటి రాత్రి హైదరాబాద్‌లో ప్రీ-రిలీజ్ ఈవెంట్ లో ఎమోషనల్ స్పీచెస్ ఆద్యంతం ఆకట్టుకున్నాయి. అయితే ఇందులో కింగ్ నాగార్జున కెరీర్ జర్నీ, స్టైల్ కంటెంట్ ని ఎలివేట్ చేసే ఏవీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇందులో నాగ్ సరసన రొమాన్స్ చేసిన చాలా మంది హీరోయిన్లు అతడిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ ఏవీలో రమ్యకృష్ణ, అనుష్క, కాజల్ అగర్వాల్ సహా దాదాపు 20 మంది కథానాయికల ఫీలింగ్ ని ఆవిష్కరించగా, నాగ్ సర్ అంటే తనకు ఫస్ట్ క్రష్ అంటూ కాజల్ తన ఎగ్జయిట్ మెంట్ ని చాటుకున్న తీరు ఆకర్షించింది. నిజానికి నాగార్జున సరసన ఘోస్ట్ చిత్రంలో కాజల్ అగర్వాల్ నటించాల్సింది. కానీ అనూహ్యంగా తన స్నేహితుడు గౌతమ్ కిచ్లుని కాజల్ పళ్లాడి లైఫ్ లో సెటిలైంది. దీంతో అప్పటికి సెట్స్ పై ఉన్న సినిమాల నుంచి వైదొలగింది. ఘోస్ట్ లో అలా ఛాన్స్ మిస్సయింది.

ఇక ఇదే ప్రీరిలీజ్ వేదికపై రణబీర్ కపూర్ (బ్రహ్మాస్త్ర కోస్టార్), కె.రాఘవేంద్రరావు, అలీ, బ్రహ్మానందం సహా ఎందరో ప్రముఖులు నాగార్జున గొప్పతనం గురించి వ్యాఖ్యానించిన ఏవీ గొప్ప హైలైట్ అయింది. ప్రయోగాలు చేయాలంటే నాగార్జున తర్వాతే అంటూ మెగాస్టార్ చిరంజీవి ప్రశంసించిన ఏవీ కింగ్ లోని గొప్పతనాన్ని ప్రత్యేకంగా ఎలివేట్ చేసింది. కాంపిటీషన్ లో ఎందరు హీరోలు ఉన్నా కానీ, నాగార్జున ఎప్పటికీ కింగ్ అనడానికి ఈ వేదిక సరిపోతుంది. 'నా సామి రంగా' ఈవెంట్‌లో అల్లరి నరేష్, రాజ్ తరుణ్, ఆషికా రంగనాథ్, మర్నా మీనన్, రుక్సార్ ధిల్లాన్ తదితరులు పాల్గన్నారు. ఈ చిత్రానికి ఆస్కార్ అవార్డు గ్రహీత ఎంఎం కీరవాణి స్వరాలు సమకూర్చారు. నా సామి రంగ మలయాళ బ్లాక్ బస్టర్ 'పోరింజు మరియం జోస్' ఆధారంగా రూపొందింది.